విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 197 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 28 | మార్చి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-

ఉక్రెయిన్‌కు మరో షాకింగ్ !

ఉక్రెయిన్ : ఉక్రెయిన్ – రష్యా యుద్ధంలో శాంతి కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... రష్యా అధినేత పుతిన్ తో కీలక చర్చలు జరిపారు. అయితే... మరోపక్క ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం రష్యాకు షాకింగ్ సహకారం అందిస్తూ.. యుద్ధం విషయంలో అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లున్నారని అంటున్నారు. అవును... ఇప్పటికే ఉక్రెయిన్ తో జరుగుతున్న వార్ లో రష్యాకు తనవంతు సహకారం అందిస్తోన్న ఉత్తర కొరియా నుంచి మరో కీలక సహాయం అందిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా... సుమారు మిగతా 2

ఇది ధర్మసత్రం కాదు

ఎప్పుడు పడితే అప్పుడు రావడానికి : అమిత్ షా

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025ను లోక్‌సభ గురువారం ఆమోదించింది. ఈ బిల్లును ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025 అని కూడా పిలుస్తారు. దీని ముఖ్య ఉద్దేశ్యం అక్రమ వలసలను అరికట్టడం. ఈ బిల్లు పాస్‌పోర్ట్, వీసా, రిజిస్ట్రేషన్, భారతదేశంలోకి ప్రవేశించడానికి, దేశం నుంచి నిష్క్రమించడానికి విదేశీయుల నియంత్రణకు సంబంధించినది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత, ఇమ్మిగ్రేషన్, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు రద్దు చేయబడతాయి. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, ఇమ్మిగ్రేషన్ చట్టం 2000 ఉన్నాయి. తాజాగా మిగతా 2

మారని మంత్రుల పనితీరు..?

విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి : 2019-2024 మధ్యలో వున్న గత ప్రభుత్వం పనితీరు... ఆయా మంత్రుల పనితీరుతో విసిగి వేసారిపోయిన ప్రజానీకాం ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీని ఇంటిపట్టునే కూర్చోబెట్టాలనే నిర్ణయంతో టీడీపీ, జెఎస్‌పి, బీజేపీ కూటమికి కనివినీ ఎరుగుని రీతిలో 164 సీట్లతో అఖండ విజయాన్నందించారు. ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థులు అనేకానేక వాగ్దానాలు ప్రజలకు ఇచ్చారు. ఆ దిశగా అడుగులు పడుతున్నాయా... లేదా... అనేది విషయం పక్కన పెడితే చాలా విషయాల్లో కూటమి ప్రభుత్వం చాలా క్లియర్‌గా వుందనేది అర్థమవుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఎట్టిపరిస్థితుల్లో జరగకూడదనే ఆలోచనలో ప్రతీ ఒక్క ఎమ్మెల్యే, మంత్రులు ఆలోచిస్తున్నప్పటికీ... కొన్ని మంత్రివర్గాల్లో మాత్రం అసంతృప్తిగానే వున్నట్లు కనిపిస్తోంది. ఆ వివరాలేమిటో చూద్దాం...

ఐదుగురు ఓకే...!

ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో విద్యాశాఖ మంత్రి 'నారా లోకేష్' 'నాదెండ్ల మనోహర్', 'నిమ్మలరామానాయుడు', 'సత్యకుమార్‌యాదవ్' కొంత వరకూ ఉపముఖ్యమంత్రి 'పవన్‌కళ్యాణ్'లు మాత్రమే తమ తమ శాఖలపైపట్టు సాధించగలిగారు. 'విద్యాశాఖ మంత్రి' 'నారా లోకేష్' దూసుకుపోతు న్నారు. తన శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలను ఆయన చేస్తున్నారు. విద్యాశాఖపై ఆయన బాగానే పట్టుసాధించగలిగారు. ఎంతో కష్టమైన 'విద్యాశాఖ'ను ఆయన తనదైన శైలిలో నిర్వహిస్తున్నారు. ఏద్కెనా సమస్యలు వచ్చినా..ఆయన వాటికి వెంటనే పరిష్కారాలు చూపిస్తున్నారు. అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను, నిరుద్యోగులను ఆయన సమన్వయం చేసుకుంటూ వెళుతున్నారు. అయితే మిగతా 2

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నా... కొంత మంది మంత్రులు ఇంకా తమశాఖలపై పట్టుసాధించలేకపోతు న్నారు. ముఖ్యంగా నూతనంగా ఎమ్మెల్యేలు అయి తొలిసారి మంత్రివర్గం లోకి వచ్చిన పలువురు మంత్రులు విఫలం అవుతున్నారన్న భావన అటు పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ వేగంగా వ్యాప్తి చెందుతోంది. 'చంద్రబాబు' మంత్రివర్గంలో 24మంది మంత్రులు ఉంటే..వీరిలో నలుగురైదు గురు తప్ప మిగతా వారంతా...విజయవంతం కాలేకపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటు పాలనా పరంగా అటు రాజకీయం గా కూడా వీరు తీవ్రంగా నిరుత్సాహానికి గురిచేస్తున్నాయనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి.

మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఓ వైపు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెడుతూనే.. మరోవైపు సామాజిక మాధ్యమాల ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను మెరుపు వేగంతో పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అవయవ దానం గురించి మంత్రి లోకేష్‌కు గుంటూరులోని రమేష్ ఆస్పత్రి వైద్యులు, సంబంధిత కుటుంబ సభ్యులు మెసేజ్ చేశారు. దీంతో వెంటనే లోకేష్ రంగంలోకి దిగారు. హుటాహుటిన చర్యలు తీసుకున్నారు. ఆయన స్పందించడంతో ఇద్దరి ప్రాణాలు సేవ్ అయ్యాయి. ఏం జరిగింది.. ? గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిడ్ డెడ్ కు గురి అయ్యారు. తీవ్ర అనారోగ్యంతో మిగతా 2

మారుతున్న స్థానికం... జనసేన సంచలనం!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఇందులో భాగంగా... తాజాగా కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) పదవిని జనసేన కైవసం చేసుకుంది. ఏపీలో రాజకీయం మారుతోంది.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ రాజకీయ మారగా.. అనంతరం జరుగుతోన్న పరిణామాల నేపథ్యంలో స్థానిక రాజకీయం కూడా మారుతోంది. ఇందులో భాగంగా... తాజాగా కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) పదవిని జనసేన కైవసం చేసుకుంది. ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అవును... ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటింది. ఇందులో భాగంగా... వైసీపీకి మాంచి మిగతా 2

ఏపీ, తెలంగాణ అసెంబ్లీ సీట్లు

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్

సీఎం రేవంత్ సంచలన కామెంట్స్ పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను లిమిట్ లో ఉంచటానికే డీలిమిటేషన్ చేస్తున్నారని విమర్శించిన సీఎం.. నియోజక వర్గాల పునర్విభజనపై రాష్ట్రాలను సంప్రదించకపోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం తన సుదీర్ఘ ప్రసంగంలో అనేక మిగతా 2

జగన్‌ని టార్గెట్ చేస్తే కాంగ్రెస్ లేస్తుందా ?

ఏపీలో రాజకీయం బీజేపీ పెద్దలకు అంతు పట్టకుండా ఉందా అంటే అవును అన్న రాజకీయ విశ్లేషణలే వినిపిస్తున్నాయి. ఏపీలో హిందూత్వ పాలిటిక్స్ చెల్లవు. అదే కనుక జరిగి ఉంటే ఈపాటికి బీజేపీ అధికారంలోకి వచ్చేసి ఉండేది. తిరుమల లడ్డూ కల్తీ అని గత ఏడాది అతి పెద్ద ఆధ్యాత్మిక వివాదం నడచినా జనాలు సహనం పాటించారు. ఉమ్మడి మద్రాస్ స్టేట్స్ లో భాగంగా చాలా దశాబ్దాలు ఏపీ ఉంది. దాంతో ద్రవిడ వాదం మూలాలు ఏపీలోనూ ఉన్నాయి. అంతే కాదు హేతు వాదం ఉంది. వామపక్ష భావజాల ప్రభావం కూడా ఉంది. అందువల్లనే ఏపీలో పూర్వకాలంలో అనేక పార్టీలు స్వతంత్రంగా పుట్టుకుని వచ్చి నాయకులు చట్ట సభలలోకి వచ్చారు. ఇక ఆస్తికత్వం ఉంది కానీ మతం వ్యక్తిగతం అన్న సన్నని గీత గురించి ఏపీ జనాలకు తెలుసు అని అంటారు. ఇవన్నీ ఇలా ఉంటే ఏపీలో 2029 నాటికి మిగతా 2

ఏ కష్టం వచ్చినా మీ అన్నయ్య ఉంటా..!

తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడకండి.. కుటుంబ సభ్యులను దుఃఖంలో ముంచవద్దు

డాక్టర్ దీపక్‌ను అరెస్టు చేశాం.. వైసీపీ ఆందోళనలు సరికాదు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : మహిళలకు,యువతులకు ఎలాంటి కష్టం వచ్చినా అన్నయ్యలా అండగా ఉంటానని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఎవరివల్లనో కష్టం వచ్చిందని, మానసిక క్షోభ కలిగిందని ఆత్మహత్యలకు, అఘాయిత్యాలకు పాల్పడి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దుఃఖంలో ముంచవద్దని ఆయన కోరారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా మీ అన్నయ్య ఆదిరెడ్డి శ్రీనివాస్ ఉన్నాడని మర్చిపోవద్దని ఆయన భరోసా ఇచ్చారు. తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, తాను వారికి తగు న్యాయం చేయడానికి కృషి చేస్తానని గురువారం ప్రజలకు సందేశం ఇచ్చారు. నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేస్తున్న ఫార్మశీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయడానికి మిగతా 2

వల్లభనేని వంశీకి మరో షాక్!

గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోందని అంటున్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోందని అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయన చేసిన పనులు, మాట్లాడిన మాటలకు ప్రతిఫలం దక్కుతుందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో తాజాగా మరో బిగ్ షాక్ తగిలింది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బిగ్ షాక్ తగిలింది. ఇందులో భాగంగా.. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఆ బెయిల్ పిటిషన్‌ను మిగతా 2

ఎడిటర్ వాయిస్

విద్యుత్ మాయాజాలం

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపింది. కూటమి పార్టీలు, చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలో చార్జీలు పెంచలేదని, రాబోయే నాలుగేళ్లు భారం వెయ్యబోమని చంద్రబాబు నమ్మబలుకుతున్నారు. ఇది పచ్చి అబద్ధం. గత తొమ్మిది నెలల్లో రెండు దఫాలుగా రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు పెట్టింది. విద్యుత్ సంస్థలను మూడు ముక్కలు చేశారు. ఉత్పత్తి రంగంలో ప్రైవేటు సంస్థలను దించారు. విద్యుత్ చార్జీలు చెల్లించిన సంవత్సరం లేదా ఐదు సంవత్సరాల తర్వాత లెక్కలు చూసి, ఆదాయం కంటే ఖర్చులు పెరిగితే ఆ తేడాని జనం నుండే వసూలు చేసే సర్దుబాటు చార్జీల విధానాన్ని ఆనాడు ప్రవేశపెట్టారు. వాటినే ట్రూ అప్, ఆ తర్వాత సర్దుబాటు చార్జీలు (ఫ్యూయల్ పవర్ పర్చేజింగ్ కాస్ట్ ఎడ్జస్ట్‌మెంట్-ఎఫ్.పి.పి.సి.ఎ)గా పిలుస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీలను ఐదు సంవత్సరాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి లెక్కించి ఆ భారం మొత్తాన్ని నెల నెలా బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదం. ప్రతి ఒక్కరి నెల విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వ బండారం బట్టబయలవుతుంది. బిల్లులలో నెలసరి వాడుకున్న విద్యుత్ యూనిట్లు, దానిపై వసూలు చేస్తున్న ఎనర్జీ చార్జీలు ఉంటాయి. నివాసాలకు యూనిట్ రూ.1.90 పైసల నుండి స్లాబు ప్రకారం పది రూపాయల వరకు వసూలు చేస్తారు. నివాసం కాని షాపులు, ఇతర సంస్థలకు అధిక స్లాబులు ఉంటాయి. ఈ చార్జీలలో పెద్ద మార్పులు లేవు. కానీ బిల్లులు మాత్రం పెరుగుతున్నాయి. ఇందులోనే మోసం ఉంది. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఆలస్యమైందనే సాకుతో రూ.25 సర్ చార్జీలు, ఇంకా ఆలస్యమైతే కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని మళ్లీ రీకనెక్షన్ చార్జీలు%ఇవన్నీ వసూలు చేస్తున్నారు. మరోవైపు గత 32 నెలల నుండి 2014-19లో వినియోగించుకున్న విద్యుత్‌పై ట్రూ అప్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరో 4 నెలలు అవి కొనసాగుతాయి. ఇవి కాకుండా 2022-23, 2023-24 సంవత్సరాల్లో కట్టిన బిల్లులపై మళ్ళీ అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా వేశారు. అది బిల్లుల్లో కలుపుతున్నారు. 2026 నవంబర్ వరకు ఇవి కొనసాగుతాయి. ప్రతి నెలా గత నెలలో వాడిన కరెంటుపై యూనిట్‌కి 40 పైసలు చొప్పున మరుసటి నెలలో మరొక సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) వసూలు చేసి ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నది. ఒక్కొక్క యూనిట్‌కి ఆరు పైసలు వసూలు చేస్తున్నారు. నివాసం కాకుండా చిన్నా చితక వ్యాపారాలేగాక పెద్ద సంస్థలకు కూడా ఇప్పటి దాకా వసూలు చేస్తున్న యూనిట్‌కు 6 పైసలను ఒకేసారి 100 పైసలకు సుంకం పెంచారు. వైసిపి ప్రభుత్వం ఈ రకంగా పెంచితే కోర్టు నిలుపుదల చేసింది. కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి 100 పైసలు వసూలు చేయటానికి చట్టబద్ధత కల్పించింది. అంటే విద్యుత్ సుంకం ఒకే సారి 15 రెట్లు (1566 శాతం) పెంచింది. వేల కోట్లు దండుకుంటున్నది. ఇదే కాకుండా ప్రతి ఇంటిలో తనిఖీలు చేసి ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు, ఇతర గృహోపకరణాలు అదనంగా ఉన్నాయని సాకు చెప్పి అదనపు లోడ్ పేరుతో వేల రూపాయలు జనం నెత్తిన అదనపు లోడ్ చార్జీలు వసూలు చేయటం నిత్యకృత్యంగా మారింది. దానికి ఇప్పుడు రాయితీ ప్రకటించి, స్వచ్ఛందంగా మీరే వెళ్లి దరఖాస్తు పెట్టుకుని 50 శాతం కడితే చాలని ఇంకొక నాటకానికి ప్రభుత్వం తెరదీసింది. రైల్వేలు వాడే కరెంటు చార్జీలు పెంచడంతో రైల్వే ప్రయాణికులపై భారం పడింది. పరిశ్రమలలో తయారయ్యే సరుకుల ధరలూ పెరిగాయి. స్థానిక సంస్థలలో మంచినీరు, డ్రైనేజ, వీధిలైట్లపై కరెంటు చార్జీలు పెంచడంతో స్థానిక సంస్థలలో మళ్లీ పన్నులు పెంచుతున్నారు. విద్యుత్ ప్రత్యక్ష భారాలేగాక, పరోక్ష భారాలూ ఎన్నో వున్నాయి. విద్యుత్ భారాలు భరించలేక కొన్ని పరిశ్రమలు మూతబడుతున్నాయి. ఉపాధి దెబ్బతింటున్నది. అభివృద్ధి మందగిస్తున్నది. చార్జీలు పెంచలేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, నియంత్రణ మండలి, అధికారులు అందరూ నమ్మబలుకుతున్నారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

ఉక్రెయిన్‌కు మరో షాకింగ్ !

3,000 మంది సైనికులను రష్యాకు పంపించింది ఉక్రెయిన్. ఈ విషయాన్ని దక్షిణ కొరియా సైన్యం తాజాగా వెల్లడించింది. ఇదే సమయంలో... ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తమ దేశంలో పర్యటించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రష్యా విదేశాంగశాఖ సహాయ మంత్రి ఆంద్రీ రూడెంకో వెల్లడించారు. దీంతో... ఈ రెండు దేశాల మధ్య యుద్ధం విషయంలో ఉత్తరకొరియా అధినేత కిమ్ ఉద్దేశ్యం అర్థమవుతుందనే చర్చ తెరపైకి వచ్చింది. వాస్తవానికి ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో రష్యా తరఫున పోరాడేందుకు ఉత్తర కొరియా ప్రభుత్వం ఇప్పటికే సుమారు 11,000 మందిని పంపించింది. అయితే... వీరిలో సుమారు 4,000 మంది మరణించడమో, గాయపడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. అయితే... ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో కేవలం సైన్య సహకారమే కాకుండా.. పెద్దమొత్తంలో షార్ట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా ఉత్తర కొరియా ప్రభుత్వం రష్యాకు తరలించిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా... 220కు పైగా 170 ఎంఎం, 240 ఎంఎం శతఘ్నులను కూడా పుతిన్ ప్రభుత్వానికి అందజేసిందని దక్షిణ కొరియా వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో... ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సమక్షంలో గురువారం ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఆర్టిఫిషియలో ఇంటెలిజెన్స్ తో అవి పని చేస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయాలలో డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు చెబుతున్నారు.

ఇది ధర్మసత్రం కాదు

ఈ ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు.విద్య, వ్యాపారం, పరిశోధనల కోసం దేశానికి వచ్చేవారిని స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు.ఇమ్మిగ్రేషన్, ఫారనర్స్ బిల్లు 2025 దేశ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను, వ్యాపార అవకాశాలను పెంపొందిస్తుందని అమిత్ షా చెప్పుకొచ్చారు. అయితే చొరబాటుదారులకు భారత్ ధర్మసత్రం కాదన్నారు. భారత్‌లో అశాంతి సృష్టించే చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మయన్మార్ నుంచి రోహ్యింగాలు, బంగ్లాదేశీయులు దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారు.వ్యక్తిగత లాభం కోసం దేశంలో ఆశ్రయం పొందుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. చొరబాటుదారులు దేశంలో అశాంతిని సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.

ఆరోగ్యం, విద్యా రంగాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇమ్మిగ్రేషన్ బిల్లు చట్టంగా మారిన తర్వాత ఇండియాను సందర్శించే ప్రతీ విదేశీయుడి గురించిన తాజా సమాచారం అందుబాటులో ఉంటుంది.ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా.. 2047 నాటికి ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని అమిత్ షా ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు. ఇమ్మిగ్రేషన్, ఫారనర్స్ బిల్లు 2025 ప్రకారం ఇండియాలోకి ప్రవేశించడానికి లేదా బయటకు వెళ్లడానికి నకిలీ పాస్‌పోర్ట్, వీసాను ఉపయోగిస్తున్నట్లు తేలితే ఏడేళ్ల జైలు శిక్ష మరియు రూ. 10 లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

మారని మంత్రుల పనితీరు..?

కూటమి ప్రభుత్వ హామీ అయిన 'మెగా డీఎస్సీ' వెంటనే అమలు చేయకపోవడం, విద్యార్థులకు ఇస్తానన్న రూ.15వేలు వెంటనే వేయకపోవడం ఆయనకు మైనస్‌గా చెప్పవచ్చు. కాగా..'లోకేష్' కార్యాలయ సిబ్బంది విషయంలోనే చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము 'లోకేష్' వద్ద పనిచేస్తున్నామన్న గర్వంతో..వారి వద్దకు వచ్చేవారిని చులకనగా చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సమస్యలపై వచ్చేవారిని కలవకుండా...తమకు ఇష్టం వచ్చిన వారినే కలుస్తున్నారని, మంత్రి కార్యాలయ అధికారుల వ్యవహారం బాగాలేదనే విమర్శలు ఉన్నాయి. కాగా జలవనరులశాఖ మంత్రి 'నిమ్మల రామానాయుడు' తనపని తాను చేసుకుంటూపోతున్నారు. ఆయన పనితీరును వంకపెట్టడానికేమీ లేదు. అయితే..ఆయనకూ, ఆ శాఖ కార్యదర్శికి మధ్య విభేదాలు ఉన్నాయని, వారిద్దరికి పొసగడం లేదని ప్రచారం జరుగుతోంది. మంత్రిని ఆశాఖ కార్యదర్శి అసలు పట్టించుకోవడం లేదని, లెక్కచేయడం లేదని, ఆయనను మార్చాలని కోరినా ముఖ్యమంత్రి 'చంద్రబాబు' అలానే కొనసాగిస్తున్నారని ఇది మంత్రికి ఇబ్బంది అవుతోందనే ప్రచారం ఉంది. వైద్యశాఖ మంత్రి 'సత్యకుమార్ యాదవ్' కూడా తనశాఖపై పట్టుసాధించారు. ఆయన చురుగ్గా పనిచేస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. తాను చేయాలనుకునే పనులను నేరుగా చేసుకుంటూ వెళుతున్నారని, ఎవరి ఆదేశాల కోసం ఆయన చూడడం లేదని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెళుతున్నారంటున్నారు.

'జనసేన'కు చెందిన 'నాదెండ్ల మనోహర్' కూడా స్థిరంగానే పనిచేస్తున్నారు. రాజకీయంగా, పాలనాపరంగా అనుభవం ఉన్న ఈయన తనశాఖపై బాగానే పట్టుసాధించారు. అయితే..అక్రమబియ్యం విషయంలో హడావుడి చేసి తరువాత..నెమ్మదించారని, దీని వెనుక ఏదో జరిగిందనే ప్రచారం సాగుతోంది. అయితే పాలనాపరంగా మాత్రం ఆయన బాగానే పనిచేస్తున్నారంటున్నారు. కాగా ఉపముఖ్యమంత్రి 'పవన్‌కళ్యాణ్' తనశాఖపై పట్టుసాధించడానికి ఇంకా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే..ఆయన పాలనను సీరియస్‌గా తీసుకోవడం లేదని, ముఖ్యమైన సమావేశాలకు గైర్హాజరు అవుతున్నారని, దీంతో ఆయనకు పాలనపై పెద్దగా ఆసక్తి లేదనే ప్రచారం సాగుతోంది. అయితే..ఆయన కార్యాలయం బాగా పనిచేస్తుందని, దీనితో..ఆయన వచ్చినా రాకపోయినా..ఆయనశాఖ పనితీరు బాగా ఉంటుందంటున్నారు.

కీలక మంత్రులు..వైఫల్యం...!

కాగా కొన్ని కీలకమైనశాఖలకు మంత్రులుగా ఉన్నవారు..తమ పనితీరును మెరుగుపర్చుకోలేకపోతు న్నారనే విమర్శలు ఉన్నాయి.ముఖ్యంగా మున్సిపల్ మంత్రి 'నారాయణ', వ్యవసాయమంత్రి 'అచ్చెంనాయుడు', రెవిన్యూ మంత్రి 'అనగాని సత్యప్రసాద్', ఆర్థికశాఖమంత్రి 'పయ్యావుల కేశవ్' హోంమంత్రి 'అనిత', మైనింగ్‌శాఖ మంత్రి 'కొల్లు రవీంద్ర'లు అంచనాల మేరకు రాణించలేకపోతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్న రాజధాని 'అమరావతి' విషయంలో 'మంత్రి నారాయణ' ఘోరంగా విఫలం అవుతున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తున్నా..రాజధానిలో ఏమీ జరగడం లేదనే భావన ప్రజల్లో ఉంది. రాజధాని ప్రాంతంలో ఈమాటలు బాహాటంగా వ్యక్తం అవుతున్నాయి. 'ఇక్కడ ఏమీ జరగడం లేదు..కనీసం...కరకట్టను కూడా వీళ్లు ఇంత వరకూ వెడల్పు కూడా చేయలేకపోయారు'..ఇంక రాజధానేమి కడతారు..అనే భావన వీరిలో ఉంది. ఎందుకు ఇంత ఆలస్యం జరుగుతుందో అర్థం కావడం లేదని వారు అంటున్నారు. గతంలో కూడా ఇదే విధంగా ఆలస్యం చేసి..గ్రాఫిక్స్ రాజధాని అంటూ ప్రత్యర్థుల ద్వారా ఎద్దేవా చేయించుకున్నారు. చివరకు అది ఎన్నికల్లో పెనుప్రభావాన్ని చూపించింది. ఈసారి కూడా ఇలా కాలాన్ని వృధా చేస్తే..గతంలో వచ్చిన ఫలితాలే వస్తాయి. 'రెవిన్యూమంత్రి' 'అనగాని సత్యప్రసాద్'కు కీలకమైనశాఖ దక్కినా..ఆయన ప్రతిదానికి 'లోకేష్' వైపు చూస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో గత ప్రభుత్వం సృష్టించిన భూసమస్యలను పరిష్కరించలేక రెవిన్యూశాఖ కిందామీదా పడుతోంది. ఇది రోజు రోజుకు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. మరో మంత్రి 'పయ్యావుల కేశవ్' పనితీరు కూడా బాగాలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆయన తనశాఖలో సగం పెత్తనం ఆయన స్నేహితుడికి అప్పగించారని, దీంతో..ఆయన పెత్తనం శాఖలో పెరిగిపోయిందనే విమర్శలు ఉన్నాయి. సదరు మిత్రుడు అన్నింటిలో వేలు పెడుతున్నాడని, తద్వారా..మంత్రికి చెడ్డపేరు వస్తుందని ఆయన సన్నిహితులే చెబుతున్నారు. ఒకప్పుడు ఫైర్‌బ్రాండ్‌గా పేరున్న 'కేశవ్' మంత్రి అయిన తరువాత కనీసమాత్రంగాన్నైనా మీడియా సమావేశాలు నిర్వహించడం లేదు. ఎందుకో..ఆయన ఒక కోటరిలో బందీ అయ్యారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక వ్యవసాయశాఖ మంత్రి తన కార్యాలయ అధికారుల అవినీతిని కట్టడి చేయలేకపోతున్నారు. వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా..చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే భావన వ్యక్తం అవుతోంది. హోంమంత్రి 'అనిత' ప్రతివిషయానికి 'లోకేష్'పై ఆధారపడుతున్నారనే ప్రచారం సాగుతోంది. మైనింగ్,ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తన ప్రత్యర్థి 'పేర్ని నాని'ని కట్టడి చేయలేకపోతున్నారు. 'పేర్ని' అక్రమ బియ్యం విషయంలో అడ్డంగా దొరికినా..'రవీంద్ర' ఏమీ చేయలేకపోయారనే భావన పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. కాగా..మిగతా మంత్రుల్లో చాలా మంది తాము మంత్రులమనే విషయాన్నే మరిచిపోయినట్లుంది. అంతే కాకుండా..గత 'జగన్' ప్రభుత్వంలో పనిచేసిన వారికే వీరు పెద్దపీట వేశారనే విమర్శలను కొనితెచ్చుకుంటున్నారు. వారి కార్యాలయాల్లో పిఆర్వోఓలుగా వారినే కొనసాగిస్తూ..అవినీతి మరకలు అంటించుకుంటున్నారు. పాలనాపరంగా వీరు కీలకంగా పనిచేయడం లేదు. దీంతో వీళ్లు పేరుకు మంత్రులు తప్ప..చేసేదేమీ ఉండదని వారి స్వంత మనుషులే చెప్పుకుంటున్నారు. మొత్తం మీద.. కూటమి మంత్రుల్లో' పెక్కుమంది తమశాఖలపై పట్టుసాధించలేక విమర్శలు కొనితెచ్చుకుంటున్నారు. త్వరలో 'నాగబాబు'కు మంత్రి పదవి ఇవ్వడానికి మంత్రివర్గ విస్తరణ చేస్తారని, ఈ సందర్భంగా ఘోరంగా విఫలమైన ముగ్గురు లేక నలుగురిపై వేటు వేస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే..ఎవరిపైనా వేటు వేయరని..ఏడాదిన్నర తరువాతే..వీరిపై వేటు ఉంటుందనే ప్రచారం ఉంది. ఈలోగా అయినా..విఫలం అవుతున్న మంత్రులు...తమ పనితీరు మార్చుకోవాలని, అప్పుడే..వారి మంత్రి పదవి పదిలంగా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి.

మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

ఆస్పత్రిలో చేరిన ఆమె బ్రెయిన్ డెడ్‌కు గురి అయినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో సుష్మ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేయడానికి ముందుకొచ్చారు. ఆమె అవయవదానంతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం జరుగనుంది. సుష్మ గుండెనే తిరుపతిలోని మరొకరికి అమర్చనున్నారు. కష్టం అంటే స్పందించే గుణం. @naralokesh అన్న చొరవతో ఒకరికి అవయవదానం, మరొకరికి ప్రాణదానం – గుండె తరలించేందుకు సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం, గ్రీన్ ఛానల్ ఏర్పాటుచేసిన లోకేశ్.అయితే.. ఈ సమయంలోనే మంత్రి లోకేష్ మానవత్వాన్ని చాటుకున్నారు. గుంటూరు నుంచి తిరుపతికి గుండెను తరలించడానికి సొంత ఖర్చులతో లోకేష్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. ఇవాళ రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుండెను గుంటూరు రమేష్ ఆస్పత్రి నుంచి తిరుపతికి తరలించనున్నారు. దీంతో గుండె మార్పిడి విజయవంతం చేయడానికి వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. సకాలంలో స్పందించిన మంత్రి నారా లోకేష్ కు సుష్మ కుటుంబ సభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మారుతున్న స్థానికం...

పట్టున్నట్లు చెప్పే కాకినాడ రూరల్ ఎంపీపీ పదవిని ఊహించని పరిణామాల మధ్య జనసేన కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా.. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా ముగియడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే... 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ స్థానాలన్నీ అప్పటి అధికార పార్టీ వైసీపీ ఖాతాలో పడిన సంగతి తెలిసిందే. అయితే.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంలో అనూహ్యంగా లెక్కలు మారిపోతున్నాయి. ఇందులో భాగంగా... తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... కాకినాడ రూరల్ మండల పరిధిలో ఏడుగురు వైసీపీ ఎంపీటీసీలు జనసేన గూటికి చేరారు. అయినప్పటికీ 8 మంది ఎంపీటీసీలు ఇంకా వైసీపీకి ఉన్నారు. ఈ సమయంలో గురువారం కాకినాడ రూరల్ ఎంపీపీ ఎన్నిక జరగ్గా.. జనసేనలో చేరిన ఏడుగురు ఎంపీటీసీపీ ఎంపీపీ కార్యాలయానికి చేరుకున్నారు. మిగిలిన వైసీపీ ఎంపీటీసీలు ఎన్నికకు గైర్హాజరయ్యారు. దీంతో.. టీడీపీ ఎంపీటీసీల మద్దతుతో జనసేన అభ్యర్థి అనంత లక్ష్మి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. దీంతో... కాకినాడ రూరల్ వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నాబాబు.. కాకినాడ సిటీ వైసీపీ నేత ద్వారంపూడి చంద్రశేఖర్ పై చర్చ మొదలైంది. ఇద్దరు బలమైన వైసీపీ నేతలు ఉన్నప్పటికీ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ తనదైన వ్యూహంతో ఈ పని పూర్తి చేశారనే చర్చ మొదలైంది.

ఏపీ, తెలంగాణ అసెంబ్లీ సీట్లు

ముఖ్యమైన విషయా లను ప్రస్తావించారు. డీలిమిటేషన్ పై రాష్ట్రాల అభ్యంతరాలు, అభిప్రాయాలను తీసుకోకపోవడాన్ని తెలంగాణ అసెంబ్లీ ఖండిస్తోందని సీఎం స్పష్టం చేశారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు నష్టపోకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న లోక్ సభ నియోజకవర్గాలనే కొనసాగించాలని సూచించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాల్సివున్నా, ఇప్పటివరకు ఆ ప్రక్రియ మొదలు పెట్టలేదని ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనం లేదనే కారణంతోనే కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ సీట్లు పెంచలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతోందని, 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్ ను 25 ఏళ్లు నిలిపేశారని గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై గందరగోళం కొనసాగుతోందని, ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశంలో జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేసినట్లు వెల్లడించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను మాజీ ప్రధాని వాజ్ పేయి కూడా వ్యతిరేకించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారని, జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకూడదని సీఎం డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, ప్రస్తుత ప్రతిపాదనల్లో పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలను లిమిట్ లో పెట్టడానికి చేస్తున్న డీలిమిటేషన్ పై అంతా ఒకే మాట మీద ఉండాలని పిలుపునిచ్చారు.

జగన్‌ని టార్గెట్ చేస్తే కాంగ్రెస్ లేస్తుందా ?

బలమైన రాజకీయ పార్టీగా అవతరించాలని బీజేపీకి ఉంది. దాతో తనకు మిత్రపక్షం అయిన జనసేన సహకారంతో పాటు అధికార కూటమిలో ఉన్న అడ్వాంటేజిని తీసుకోవాలని బీజేపీ చూస్తోంది. ఇక ఏపీలో కూటమిలోని మూడు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థిగా వైసీపీ ఉంది. టీడీపీ జనసేన బీజేపీ ఒకే భావసారూప్యం కలిగిన పార్టీలు. దాంతో ఈ మూడూ కలసి అరవై శాతం ఓటింగ్ పట్టేసాయి. ఆ మిగిలిన నలభై శాతం ఓటింగ్ వైసీపీ వద్ద ఉంది. ఆ ఓటింగ్ పెద్ద ఎత్తున టర్న్ చేసుకుంటే ఏపీలో బలంగా పాతుకుని పోవచ్చు అన్నది బీజేపీకి ఉంది. జనసేనకు కూడా టీడీపీ కంటే వైసీపీని దెబ్బ తీస్తేనే తొందరగా ఆ రాజకీయ ఖాళీలోని తాము వెళ్ళగలమన్న ఆలోచనలు ఉన్నాయి. ఇక టీడీపీ సంగతి తెలిసిందే వైసీపీ ప్రత్యర్థిగా బలంగా ఉంటే రాజకీయంగా సవాళ్ళే అన్నది ఉంది. పైగా జనాలు తమిళనాడు ఆనవాయితీని అనుసరిస్తే ఎంత బాగా పాలించినా కూడా ఓటమి తప్పదన్న లెక్కలూ ఉన్నాయి. దాంతో మూడు పార్టీలూ మూడు విధాలుగా ఆలోచిస్తూ వైసీపీని టార్గెట్ చేస్తున్నాయి. అయితే ఏపీలో వైసీపీని దెబ్బ తీస్తే ఆ ఓటు బ్యాంక్ ఈ మూడు పార్టీలకు మళ్ళుతుందా అంటే రాజకీయ విశ్లేషణలు చూస్తే అలా జరిగే చాన్స్ లేదని చెబుతున్నాయి.

ఏపీలో కాంగ్రెస్ అత్యంత బలంగా ఉండేది. అడ్డగోలు విభజన కారణంగానే కాంగ్రెస్ చతికిలపడింది. దాంతో ఆ ప్లేస్ లోకి దూసుకుని వచ్చిన వైసీపీ గట్టి పార్టీగా ఎమర్జ్ అయింది. ఈ రోజుకీ వైసీపీ ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ దే అని చెప్పాల్సి ఉంది. ఒకవేళ ఏ కారణం చేత అయినా ఏపీలో వైసీపీని టార్గెట్ చేసి జగన్ ని ఇబ్బందుల పాలు చేస్తే అది కాంగ్రెస్ కే వరంగా మారుతుందని అంటున్నారు. 2012లో జగన్ ని జైలులో పెట్టారు. కానీ అపుడు ఉన్న రాజకీయ సన్నివేశాలు వేరు. కాంగ్రెస్ విభజన వల్ల కోలుకోలేకపోయింది. పైగా జగన్ మీద పూర్తి స్థాయిలో మోజు సానుభూతి ఉన్నాయి. వైఎస్సార్ కుటుంబం అంతా ఏకమై జనంలోకి వచ్చి పోరాడింది. దాంతో వెల్లువలా ఎమోషన్స్ పండాయి. ఫలితంగా వైసీపీ స్ట్రాంగ్ అయింది. ఈసారి జగన్ ని అరెస్ట్ చేస్తే వైసీపీలో ఆయన లేకుండా పార్టీని ఎవరు లీడ్ చేయగలరు అన్నది ఒక చర్చగా ముందుకు వస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ కి ఒక మంచి అవకాశంగా ఏపీ మారవచ్చు అని అంటున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ సర్కార్ ఉంది. రేవంత్ రెడ్డి వంటి డైనమిక్ లీడర్ సీఎం గా ఉన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలపడుతోంది. ఆ ప్రభావం ఏపీ మీద పడి ఎన్డీయే వ్యతిరేక శిబిరం బలంగా తయారు కావచ్చు అని అంటున్నారు. అంటే ఏపీలో జగన్ ని డిస్టర్బ్ చేస్తే బీజేపీకి మేలు జరగకపోగా కాంగ్రెస్ ని కోరి లేపినట్లు అవుతుందని అంటున్నారు. ఏపీలో లిక్కర్ స్కాం విషయంలో సీబీఐ ఈడీలను రంగంలోకి దించుతారు అన్న చర్చ సాగుతున్న నేపథ్యంలో జగన్ విషయంలో బీజేపీ పెద్దల ఆలోచనలు ఏమిటి అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. మరో వైపు చూస్తే తనకు రాజకీయంగా లాభం లేకపోతే బీజేపీ ఎందుకు పొలిటికల్ గా బిగ్ ఆపరేషన్ కి రెడీ అవుతుంది అన్న సందేహాలు కూడా ఉన్నాయి. మొత్తానికి అయితే ఏపీలో జరిగే పరిణామాలు జాతీయ స్థాయిలోనూ ప్రతిబింబించవచ్చు అని అంటున్నారు.

వల్లభనేని వంశీకి మరో షాక్!

ధర్మాసనం డిస్మిస్ చేసింది. వాస్తవానికి గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ఆయనను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ కు తెరలించారు. ఇదే సమయంలో... ఈ కేసుతో పాటూ మరిన్ని కేసులు కూడా ఆయనపై నమోదైన పరిస్థితి. దీంతో.. ఆయన ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఆయన

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం
మార్చి/28/2025

3

www.viswamvoice.com

అమరావతికి 280 మంది
లబ్ధిదారులను పంపనున్నట్లు వెల్లడించిన కలెక్టర్

అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ : గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి4 కార్యక్రమాల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దే శించి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ పీ4 విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుండి ఏడు బస్సులను ఏర్పాటు చేసి ఒక్కొక్క బస్సులో 40 మంది లబ్ధిదారులను అమ రావతికి పంపనున్నట్లు తెలిపారు పేదరికంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థిని విద్యా ర్థులు, రైతులు, వేతన జీవులను, నాలుగు కేటగిరీ లుగా విభజించి 20% ప్రాతి పదికన వెరసి 280 మందిని పంపనున్నట్లు తెలిపారు జిల్లాకు నోడల్ అధికారిగా కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ ను నియమిం చారన్నారు. సిపిఓ మొబలైజేషన్ ఏర్పాట్లు పర్య వేక్షిస్తారని డి ఎల్ డి వో కొత్తపేట డ్వామా పిడి డి ఆర్ డి ఏ పి డి, వ్యవసాయ అధి కారి లబ్ధిదారులను ఎంపిక చేయాలని దేవాదాయ ధర్మా దాయ శాఖ సహ కారంతో లబ్ధిదారులకు ఉగాది పర్వది నాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడి, పులిహోర అల్పా హారం వసతులు ఉగాది సాంప్రదాయ బద్దంగా ఏర్పాటు చేయాలన్నారు మధ్యా హ్నం భోజనం ఏర్పాట్ల కొరకు గన్నవరంలో ఒక ఉప తాసిల్దార్, మరొక ఉప తాసి ల్దార్ వేదిక వద్ద నియమించా లన్నారు వేడుకలు అమరావ తిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్వహి స్తారన్నారు వేడుకలు ముగిసిన పిదప రాత్రి భోజనం వేదిక వద్దే ఏర్పాటు చేస్తారని తదుపరి బస్సులు తిరుగు ప్రయాణం అవు తాయని తెలిపారు ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వా మ్యం పి 4 తో ప్రతి ఇంటికి అభి వృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి అందుతుందన్నారు అందరికీ ఆరోగ్యం, సంపద,

సంతోషమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన పేదరిక నిర్మూలన కార్యక్రమం పి-4 పాలసీ అన్నారు. ఈ పథకం ప్రతి కుటుంబంలో పేదరికాన్ని అధిగమించిఆర్థికంగా, సామా జికంగా బలోపేతం చేయడా నికి ఉద్దేశింపబడిందన్నారు. ఈ విధానంలో ఆర్థికంగా పరి పుష్టిగా ఉన్న పది శాతం వారి సహకారం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న 20 శాతం పేదలకు ఆర్థిక సాధికారతతో జీవనప్రమా ణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా సర్వే జరిగింద న్నారు లక్షల కుటుంబాల్లో ఎంపిక చేసిన కొన్ని కుటుం బాలను జీఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది సర్వే చేశారన్నారు సంబంధిత సిబ్బంది గ్రామ సభ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించార న్నారు ఈ సర్వే అదనపు సంక్షేమ పథకం మాత్రమేనని. ఈ సర్వే ఇతర సంక్షేమ పథకాలపై ప్రభావం ఉండదన్నారు. ప్రతి ఒక్క కుటుంబా నికి ఇప్పుడు ఇస్తున్న ఏ పథకం ద్వారా రద్దు చేయరనీ జీ ఎస్ డబ్ల్యూ ఎస్ ఉద్యోగులు సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్ను రూపొం దించిందన్నారు. ఈ సర్వేను కుటుంబ యజమాని అను మతితో మాత్రమే చేశార న్నారు. సర్వేలో మొబైల్ యాప్ ద్వారా ప్రతి కుటుంబం నుంచి 27 ప్రశ్నలకు సంబం ధించి వివరాలు సేకరించా రన్నారు. ఈ సర్వే పరిధి లోకి వచ్చే కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ లేని వారు, తాగునీరు అందు బాటులో లేనివారు, బ్యాంకు వ్యక్తిగత ఖాతా లేనివారు, కుటుంబంలోని వ్యక్తులకు ఎటువంటి సంపాదన, ఆదాయ వనరులు లేనివారు, గ్యాస్ కనెక్షన్ లేనివారు, పక్కా ఇల్లు లేనివారు అర్హులుగా గుర్తిం చారని అదేవిధంగా మౌలిక సదుపాయాలైన టెలివిజన్, ఫ్రిడ్జ్, ఏసీ, ల్యాప్ టాప్ వంటి గృహోపకరణాలు లేనివారు మాత్రమే అర్హులుగా ప్రభు త్వం నిర్ణయించిందన్నారు సామాజికంగా, ఆర్థికంగా పైన వున్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున వున్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరిం చారు తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థి కంగా ఎదిగేందుకు వీలవుతుం దన్నారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి డిఆర్ఓ రాజకుమారి ఆర్డీ వోలు అఖిల శ్రీకర్, సిపిఓ వెంకటేశ్వర్లు, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు

కాకినాడ రూరల్ ఎంపిపి పదవి జనసేన కైవసం

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక నేపద్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల వైసిపి నుండి 7 గురు ఎంపిటీసి లు ఇటీవల జనసేన గూటికి చేరడంతో ఎంపిపి పదవి జనసేన పార్టీకి చెందిన ఎంపీటీసీ శ్రీమతి నందిపాటి అనంతలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు ఎన్నికల అధికారిగా డ్వామా పిడి వ్యవహరిం చగా, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పర్యవేక్షించారు. రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ హాజరై నూతనంగా ఎన్నికైన ఎంపిపికి అభినందనలు తెలిపారు. కూటమి నాయకు లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన పాత కోరంగి విద్యార్థిని

తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్: నవోదయ విద్యాలయం ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన రాక్షస్థాయి పరీక్షలలో పాత కోరంగి గ్రామానికి చెందిన దడాల లోవరాజు కుమార్తె దడాల లాస్య ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దాపురం నవోదయ కు ఎంపికైనట్లు పాత కోరంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఏ ఎస్ వి ఎన్ వీర్రాజు తెలిపారు. ఉపాధ్యాయులు కాశీ రవీంద్ర, పరమట మాతృ శ్రీ ప్రోత్సాహంతో లాస్య పరీక్షలకు సిద్ధమై సీటు సాధించినట్లు తెలిపారు. నవోదయకు ఎంపికైన లాస్యను ఎంఈఓ లు మోకా ఉమా, ఏ.మంగాయమ్మ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, అప్పారావు అభినందించారు.

యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎన్ఆర్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె

యానాం, విశ్వం వాయిస్ న్యూస్: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ప్రభుత్వానికి సంబంధించిన యానాలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో గత 25 సంవత్సరాలుగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో ఎన్ ఆర్ హెచ్ ఎం లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వీరు గత మూడు రోజులుగా సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరిస్థితి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, చాలీచాలని జీతాలతో ఇల్లు కడుక్కోవడం కష్టమవుతుందని సిబ్బంది మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం ఎదుట కొంతసేపు నిరసన తెలిపి, సుప్రీంకోర్టు మా యొక్క పనికి తగినంత జీతం కనీస వేతనాలు అందించాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ప్రభుత్వం సుప్రీంకోర్టు యొక్క ఆదేశాలను పట్టించుకోకుండా ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటు న్నామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనికి తగిన వేతనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏటిగట్టుకు ఎట్టకేలకు మోక్షం

తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని పోలేకుర్రు పంచాయతీ తూర్పు పేట కటింగ్ వద్ద కాలువ ఏటిగట్టుకు గండిపడి దశాబ్దాలుగా ప్రజలు రైతులు మత్స్యకారులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక ప్రజలు కాలువ గట్టు ద్వారా రైతులు కాలువ గట్టు ద్వారా ప్రయాణించడానికి గత పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ చొరవతో గండిబూచి శాశ్వత నిర్మాణం చేపట్టి కాలువగట్టు రహదారికి మోక్షం కలిగించారు. ఎమ్మెల్యే మరియు కలెక్టర్ చదువుతూ గండి పూడ్చి శాశ్వత నిర్మాణం చేపట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా 25 లక్షల నిధులతో పనులు పూర్తి చేశారు. స్థానిక రైతులు మత్స్యకారులు పోలేకుర్రు పరిధిలోని ఆ కాలువ గట్టు లో ప్రయాణించే రైతులు శాశ్వత పరిష్కారం ఏర్పాటు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు మాట్లాడుతూ ఈ కాలువ గట్టు ద్వారా వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇబ్బందులను తొలగించి శాశ్వత పరిష్కారం చూపినందుకు స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సాగిలి కి కృతజ్ఞతలు తెలిపారు.

అమలాపురంలో రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు అమలాపురం పట్టణ అధ్యక్షులు రేకపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత గడియార స్తంభం వద్ద గల శ్రీ గణపతి ఆలయం నందు రామ్ చరణ్ కి ఆయురా రోగ్యాలు, విజయకాంతులు ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేయిం చారు. అనంతరం స్థానిక శేఖర్ దియేటర్ నందు మెగా అభి మాన సంఘాల నాయకులు, అభిమానులు, ప్రేక్షకుల మధ్య పుట్టినరోజు కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనం తరం వివిధ ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మెగా అభిమాన సంఘాల సీనియర్ నాయకులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను, నల్లా నాయుడు, ఆర్.డి.యస్.ప్రసాద్, వర్రే శేషు, పోలిశెట్టి రాము, గొర్తి పవన్, మోరం దొరబాబు, ఆచంట శ్రీను, చాగంటి ప్రసాద్, పెదమ ల్లు మణికంఠ, గంటా శేషు మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

ద్విచక్ర మోటార్ వాహన ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి

- బాధ్యతగా భావించండి : సి.ఐ.సురేష్

మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: మోటర్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం తప్పని సరి అని మండపేట టౌన్ సిఐ దారం సురేష్ పేర్కొన్నారు. మండపేట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో మండపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ ఎస్ఐ జి చంటి లు ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేశారు. ఈ తనిఖీ చేసే క్రమంలో హెల్మెట్ ఉపయోగించని కొంతమంది వాహనదారులకు ఫైన్ విధించకుండా ఫైన్ చెల్లించే నగదుతో వారికి హెల్మెట్లు కొనిచ్చారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ మాట్లాడుతూ వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నా రు. హెల్మెట్ అనేది వారి కుటుంబానికి కూడా శ్రీరామరక్ష లాంటిదని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ఉపయోగిస్తే రోడ్డు ప్రమాదాల సంభవించే మరణాలు అరికట్టవచ్చని ఆయన అన్నారు.

గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలి

- మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసు కోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు

అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

అవే రూ.15 కోట్ల నిధులు ప్రచారం మాత్రం బోలెడు..!

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నప్పటి నుంచి నిధులు లేమితో అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొట్టు మిట్టాడుతూ ఉన్న విషయం జగద్విదితమే. ఐతే అప్పో సప్పో చేసి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తన శక్తి మేరకు అరకొరగానైనా అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాల అమలుకు అడపా దడపా నిధులను విడుదల చేస్తోంది. ఒక్క జాతీయ పథకమైన మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకనకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తూన్న నిధులు మినహా రాష్ట్ర ప్రభుత్వం తాను స్వతహాగా నిధులు మంజూరు, విడుదల చేయడం అంటే అదో అద్భుతమైన విషయంగా మారింది. ఈ నిధుల విడుదల చేసిన విషయమై బోలెడంత ప్రచారం చేస్తున్నారు. అందుకు ప్రధాన వార్తా స్రవంతి ఐన వివిధ దినపత్రికల తోపాటు వివిధ సామాజిక మాధ్యమాల్లోనూ విస్తృతంగా వివరంగా ప్రచారం చేస్తున్నారు. ఉదాహరణకు...., కాకినాడ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ గ్రామాల్లో తారు రోడ్లు నిర్మాణానికి రూ. 15 కోట్ల 83 వేలు విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారమే మీడియాకు సామాజిక మాధ్యమాల ద్వారా పత్రికా ప్రకటనగా విడుదల చేసారు. ఇంత వరకూ బాగానే ఉంది. కానీ తెల్లారి గురువారం ఉదయం 10 గంటల సమయం అయ్యే సరికి ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోనూ స్థానిక నాయకులు కూడా పాత్రికేయుల సమావేశాలను ఏర్పాటు చేసి ఆ రూ. 15 కోట్ల 83 వేలు విడుదల విషయాన్ని ఎంచక్కా మీడియాకు వెల్లడించారు. నిధులు విడుదల అయ్యిన విషయం మాత్రం ఒక్కటే. కానీ ఆ విషయాన్ని వెల్లడించే నేతలు, ప్రాంతాలూ మాత్రం వేర్వేరు. ఎమ్మెల్యే సత్యప్రభ తొలి ప్రకటనను వార్తగా రాసిన పాత్రికేయులు మళ్ళీ మండలాల వారీగా పాత్రికేయుల సమావేశంలోని అదే విషయాన్ని మళ్ళీ వార్తగా రాసి బహుళ ప్రచారం కల్పించడం ఓ వింత పోకడ. అయితే ఈ తరహా ప్రచారం ఇదే తొలిది కాబోలు.

ఇఫ్తార్ విందు భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం

- మండపేటలో ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: హిందు ముస్లిం క్రైస్తవుల ఐక్యత కు ఇఫ్తార్ విందులు నిదర్శనంగా నిలుస్తాయని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపే ట జామియా మస్జిద్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనాఫి అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అతవుర్ రెహమాన్, ఎండి కరీముల్లా షా ఖాదరిలు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను సత్కరించారు. ముస్లింలందరితో కలసి ఆయన విందు ఆరగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేటలో దశాబ్దాలుగా హిం దూ ముస్లిం క్రైస్తవుల ఐక్యత వుందన్నారు. అందరూ కలిసి మెలసి జీవిస్తున్నారని పేర్కొన్నారు. పవిత్ర రమజాన్ మాసం మరో మూడు రోజుల్లో పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు తన తరపున రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పాలచర్ల శిరీష్, కొవ్వాడ అప్పన్న బాబు, శెట్టి రవి కుమార్, ఎండి కరీం, ఎండి గయసుద్దీన్, మెకానిక్ కరీం, షేక్ నిసార్ అహ్మద్ బిలాల్, సయ్యద్ అలీషా గాంధీ, ఎండి అర్షి, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా విళ్ల మారుతీ ప్రసాద్

స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్‌ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యా నందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత, మిద్దె ఆదినారాయణ, ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై అధికారుల కుస్తీ

తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ : రాబోయే సంవత్సరానికి ఆయా పంచాయతీలకు సంబంధించి తయారు చేయవలసిన కార్యాచరణ ప్రణాళిక కోసం అధికారులు కుస్తీ పడుతున్నారు. మార్చి నెలాఖరు దగ్గరపడడంతో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్(జి.పి.డి.పి.)2025, 26 సంవత్సరానికి సంబంధించి తయారు చేయవలసిన యాక్షన్ ప్లాన్ కోసం గత రెండు రోజులుగా రేయింబ వళ్లు అధికారులు ఆన్లైన్ పనులు చేస్తున్నారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు మండల పరిషత్ లో ఇన్చార్జి ఈ. ఓ పి. ఆర్. డి. వి. జె. వి. రమణ ఆధ్వర్యంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, పంచాయతీల వారి బడ్జెట్ అభివృద్ధి ప్రణాళికలను కంప్యూటర్లో పొందుపరుస్తున్నారు.

పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఈతకోట గ్రామంలోని జెడ్పిపాఠశాలలో అవగాహన కల్పించిన కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్

రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ : రావులపాలెం.పిల్లల పట్ల తల్లీ తండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవా లని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం నాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపాలెం పోలీస్ వారి ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు తల్లీ తండ్రులకు అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ యాప్లు ఇన్ స్ట్రాగ్రామ్ ఆన్ లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞానవ్యక్తుల వలలో పడకండన్నారు ఇదే పనిగా కొంత మంది వ్యక్తులు అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు మద్యం గంజాయి మత్తుకు బానిసలవున్నా రని ఇటు వంటి వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లీ తండ్రు లు చూసుకుంటూ ఉండాలని కోరారు సెల్ ఫోన్లు చెడు మార్గానికి కాకుండా మంచికి వినియోగించుకోవాలన్నారు విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లీ తండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు. ఆన్‌లైన్ గంజాయి క్రికెట్ బెట్టింగ్ ర్యాగింగ్ జూదం నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహనా కల్పించారు అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నా రు మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ర్యాగింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా డ్రగ్స్ గంజాయిలాంటి వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు బండ్ల మీద ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించా లన్నారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగుతున్నారన్నారు చూస్తుండగానే కుటుంబలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యిపోయి చాలా నష్టపోయిన కుటుంబాల ను సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నాంమని దీనిపై అవగాహన పెంచుకుని నడుకోవాల న్నారు. ఈ కార్యక్రమం లో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు, ఎస్సై.యన్ రాము. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామ లక్ష్మణ శర్మ. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.వి కృష్ణారెడ్డి. పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్. గ్రామ పెద్దలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులకు

నియామక ఉత్తర్వులు అందించిన కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ : హైదరాబాదులోని తుక్కుగూడకు చెందిన పాక్స్ కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ పోస్టులకు గురువారం వికాస ఆధ్వర్యంలో కంపెనీ మానవ వనరుల అధికారుల ద్వారా నిర్వహించిన జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులతో నిర్వహిం చారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపా రు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన 16 మంది అభ్యర్థులకు స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వారి చేతుల మీదుగా ఉద్యోగ నియ

మాకపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల పాలిట వరంగా వారి ప్రగతికి, భరోసా దిక్సూ చిగా వికాస నిలుస్తోంద న్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యోగాన్వేషణ ప్రారంభించి ప్రతిభకు మరింత పదును పెడు తూ నైపుణ్యాలను పెంపొందించు కొని లక్ష్య సాధన దిశగా ఆశయాన్ని చేరుకుంటూ మంచి ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకోవాలని సూచించారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతికంగా వస్తున్న మార్పులను అన్వయిం చుకుని అందిపుచ్చుకో వడంతో పాటు ఏ ఉద్యోగానికైనా భావవ్యక్తీకరణ, నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల యువతీ

యువకుల ప్రగతికి వికాస ఉద్యోగ అవకాశాలు కల్పన విభాగం చేస్తున్న కృషిని ఆయన అభినం దించారు. ఈనెల మొదటి వారంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 20 మంది అభ్యర్థులు కంపెనీ ఉద్యోగాలలో విధులు నిర్వహిస్తున్నా రని వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ వెల్లడించా రు ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థులు కూడా ఈ నెల 24 వ తేదీ సోమ వారం కంపెనీలో జాయిన్ కావడానికి సిద్ధంగా ఉన్నా రని రమేష్ తెలిపారు. ఉద్యోగాలలో జాయిన్ అయిన 36 మందికి ఉద్యోగాలలో నిలదొక్కు కునేందుకు మార్గనిర్దేశం చేయడంతో పాటు యోగ క్షేమాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యత కంపెనీ మానవ వనరుల అధికారులు వహించాల ని ఆయన సూచిం చా రు.ఈ కార్యక్రమంలో పాక్స్ కాన్ కంపెనీ హెచ్ ఆర్ శ్రీకాంత్ వారి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరి జిప్మెర్ డెరైక్టర్ వీర్‌సింగ్ నెగిని కలిసిన

ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్

యానాం, (పుదుచ్చేరి), విశ్వం వాయిస్ న్యూస్: పుదుచ్చేరి జిప్మెర్ డెరైక్టర్ వీర్ సింగ్ నెగి ని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిసారు. యానం లో ఉన్న జిప్మెర్ హాస్పిటల్ నందు పూర్తి స్థాయి వైద్యం ఏప్రిల్ మే నెలలో అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అని గత యానాం పర్యటన లో చెప్పిన సంగతి మరో సారి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యానంలో జిప్మెర్ హాస్పిటల్ నీ సాధ్యమై నంత త్వరగా పూర్తి స్థాయి వైద్యం యానం ప్రజలకి ఆనందిం చాలని అదేవిదంగా గతంలో కూడా అనేక సార్లు డయాలసిస్ విభాగం ఏర్పాటు కి ఆమోదం తెలిపిందని దానికి సంబంధించి పనులు ఇంతవరకు వచ్చాయని అదేవిధంగా పూర్తి స్థాయి వైద్యులు మరియు నర్సింగ్ నియామకం కోసం నోటిఫికేషన్ పద్ధతి లో నియమించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాసం ఉండాలని కోరారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే యానాం లో జిప్మెర్ హాస్పిటల్ పూర్తి స్థాయి లో అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని విధాలుగా పనులు పూర్తి అయ్యాయని డైరెక్టర్ వీర్ సింగ్ నెగి తెలిపారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రతిక ప్రకటనలో తెలిపారు.

ఎందుకు చంద్రబాబుపై కక్ష సాధింపు?

- సల్మాన్ హుస్సేన్

మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : కొందరు ముస్లిం నాయకులు, చంద్రబాబు ప్రభుత్వంపై దూషణలు చేస్తూ ముస్లింలపై విద్వేషాలు పెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారని టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ పేర్కొన్నారు. చంద్రబాబు, ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులను బహిష్కరించాలని పిలుపు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇదంతా వైసీపీ కనుసన్నల్లో జరుగుతోందనీ ఆరోపించారు. ముస్లింలకు మేలు చేయాలని కృషి చేస్తున్న చంద్రబాబు ని విమర్శించి, దూషించి, వైసీపీచే ప్రేరేపించబడ్డ ముస్లిం నాయకులు ఏం సాధించాలని అనుకుంటున్నారనీ ప్రశ్నించారు.స్వతహాగా, చంద్రబాబు ఎంతో సెక్యులర్ మనస్తత్వం కలిగిన నాయకుడ న్నారు. గతంలో బిజెపితో పోటీ చేసుకున్నప్పటికీ కూడా,

ముస్లింలకు హాని కలిగించే ఎలాంటి చర్యను ఆయన అంగీ కరించలేదన్నారు. ముస్లింల కోసం ఎన్నో పథకాలు, కార్యక్ర మాలు ఆయన చేపట్టారన్నారు. 2014 నుంచి 2019 వరకు బిజెపి భాగస్వామ్యంతో చంద్ర బాబు ప్రభుత్వం నడిపిన ప్పటికీ, ఏపీలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ జరగడానికి అవకాశం ఇవ్వలేదన్నారు. పవిత్ర రమజాన్ మాసంలో పవిత్ర ఇఫ్తార్ విందు ను బహిష్కరించడం చంద్రబాబు ను దూషించడం తగదని ఆయన హితవు పలికారు.

వక్ఫ్ ఆస్తులను కాపాడాలని

ఎమ్మెల్యేకు వినతిపత్రం

మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ : మండపేట పట్టణం కలువపువ్వు సెంటర్లోని జామియా మసీదు స్థలంలో జొన్నల వెంకటేశ్వరరావు కుమారులు ఇద్దరు అక్రమ భవనం కట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆక్రమించి కట్టిన భవనాన్ని వెంటనే లాక్కుని మసీదుకు అప్పగించాలని కోరుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు ముస్లిం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళకు ముస్లిం నాయకులు ఎండీ అతావుర్ రెహ్మాన్, ఎండీ కరీం, సల్మాన్ హుస్సేన్, గయాసుద్దీన్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జామియా మసీద్ చుట్టూ వున్న షాపింగ్ కాంప్లెక్స్ గతంలో ఆక్రమణకు గురైందని, దాన్ని జొన్నల వెంకటేశ్వరరావు ఆయన కుమారులు కొనుగోలు చేసి మున్సిపల్ అనుమతులు లేకుండా మసీదు స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించి కట్టారని వివరించారు. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అండదండలతో వక్ఫ్ భూమిని కాజేసి అక్రమంగా రెండంతస్తుల భవనం కట్టారని తెలిపారు. అప్పటి మున్సిపల్, రెవెన్యూ అధికారులు రామ్ కుమార్, తంగెళ్ళ రాజరాజేశ్వర రావులు ముడుపులు అందుకుని అక్రమ నిర్మాణ దారునికి కొమ్ము కాశారని ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకుని మసీదు స్థలంలో కట్టిన భవనాన్ని తిరిగి మసీదుకు అప్పగిం చాలని వేగుళ్లను వేడుకున్నారు. ఈ విషయంపై తక్షణమే చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల ఆదేశించారని ఫిర్యాదుదారులు తెలిపారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం

రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని రాజోలు శాసనసభ్యుడు దేవ వరప్రసాద్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీలలో వీధిదీపాల నిర్వాహణ సక్రమంగా ఉండాలన్నారు. జలజీవన్‌మిషన్ పథకం కింద వాటర్‌ట్యాంకులు నిర్మించామని వేసవిలో రాజోలు మండలంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ప్రతి ఇంటికి శు ద్ధమైన తాగునీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని అన్నారు. తాగునీరు, పరిసరాల పరిశుభ్రత బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు. గ్రామాలలోని

సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటిని తక్షణం పరిష్కరించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి కృషి చేయాలని చెప్పారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనువాస్, జెడ్పిటిసి మట్టా శైలజా,వైస్ ఎంపిపిలు పొలమూరి శ్యాంబాబు, అనందరావు,ఎంపిడిఒ రాంబాబు,తహసీల్దార్ ఎన్.ఎస్.ఎస్. ప్రసాద్,డిసి పినిశెట్టి బుజ్జి,వివిధ పంచాయితీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

గొల్లప్రోలు, విశ్వం వాయిస్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ కార్యా లయం వద్ద జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుంచే చిన్న, మండల అధ్యక్షులు ఓరుగంటి నందీశ్వరుడు, సిఐటియు నాయకులు కరణం విశ్వనాథం మాట్లాడారు. శానిటేషన్ వర్కర్లు పని చేయడానికి కావలసిన పనిముట్లు, వాహనాల మెటీరియల్స్ అందించడం లేదన్నారు. సబ్బులు, బ్లౌజులు, నూనె, యూనిఫాం ఇవ్వాలని, ఇనుప చక్రాల బళ్ళకు మరమ్మతులు చేపట్టాలని, చీపుర్లు అందజేయాలని కోరారు. నగర పంచాయతీ పరిధిలో శానిటేషన్ వర్కర్ల సంఖ్యను పెంపుదల చేయాలని

డిమాండ్ చేశారు. నాలుగేళ్ల క్రితం మృతి చెందిన కార్మికుడు బంగారు రాముకు నష్ట పరిహారం రూ.2 లక్షలు వచ్చాయని అధికారులు వెల్లడించారని, అయితే ఆ పరిహారాన్ని నేటికీ ఇవ్వలేదన్నారు. కోవిడ్ కాలంలో పనిచేసిన 8 మందికి ఇప్పటికీ జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ అధ్యక్షులు ఎన్.ఏసమ్మ, సత్యవతి, దివ్యవాణి, సింహాచలం, పైడిరాజు, చిన్ని, లోవకుమారి, వెంకటేశ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌లో 817వ రోజు అన్నదానం

తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్: కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 817వ రోజు ఉచిత అభాగ్యులకు భోజన పథకం ద్వారా అభాగ్యులకు అన్నదానం అందజేశారు. కాలరేవులోని శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు కొండవీటి శివరామకృష్ణ భార్య నాగమణి ఇటీవల మృతి చెందారు. వారి కుమారులు సుబ్రహ్మణ్యం శ్రీ సాయి బుచ్చి రామయ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ద్వారా పెద్ద కార్యం పురస్కరించుకొని ఆ భాగ్యలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, పలు గ్రామాల్లో ఉన్న అభాగ్యులకు అన్నదానం చేసి ఫలహారాలు అందజేశారు. అభాగ్యులకు వీరు చేసిన దానిని లయన్స్ క్లబ్ తాళ్ళరేవు సభ్యులు కొండవీటి శివరామకృష్ణ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరలో మహిళలతో అశ్లీల నృత్యాలు

యు.కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో పోలేరమ్మ జాతరలో బుధవారం అర్ధరాత్రి మహిళలతో అశ్లీల నృత్యాల ప్రదర్శనలు జరిగాయి. దైవభక్తి చాటున గ్రామా దేవతల జాతరలలో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్లీల నృత్యాలను నివారించవలసిన నాయకులే దగ్గరుండి కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. మరికొన్ని రోజుల్లో గ్రామాలలో జరగనున్న జాతరలో అశ్లీల నృత్యాలు జరగకుండా చూడాలని పలువురు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన పోలీసు వారు పట్టించుకోకుండా ఉండడంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న బంగారం ధరలు

బంగారం... ఈ పేరు వింటేనే భారతీయులకు ఎంతో ఉత్సాహం, ఆసక్తి. తరతరాలుగా ఇది కేవలం ఆభరణంగానే కాకుండా, సంపదకు, భద్రతకు చిహ్నంగా నిలుస్తోంది. ఆర్థిక అనిశ్చితి సమయాల్లో సురక్షితమైన పెట్టుబడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అలాంటి బంగారం ధరలు ఇటీవల కాలంలో పెరుగుతూ వస్తున్నాయి. మరి, దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరల సరళి ఎలా ఉందో వివరంగా తెలుసుకుందాం.. పడిసి ధరలు రోజు రోజుకు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ రోజు ఏకంగా 22 క్యారెట్ గోల్డ్ గ్రాముకు రూ. 40 పెరిగింది. 24 క్యారెట్ బంగారం గ్రాముకు రూ.44 లకు పెరిగింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గ్రాముల బంగారం ధర రూ.8,984 ఉండగా, 22 క్యారెట్ల గ్రాముల ధర రూ.8,235 ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.89,840 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,350 ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు చూస్తే.. దేశ రాజధానిలో ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. 8,211, 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. 8,956 గా ఉంది. ఇది ఉత్తర భారతదేశంలో కీలక మార్కెట్‌ను సూచిస్తుంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,235, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,984 గా ఉంది. పుణేలో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,235, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,984 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,235, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,984లకు చేరింది. అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,240, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,989 గా ఉంది. హైదరాబాద్, విజయవాడలో బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,235, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,984 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,235, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,984 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,196, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,941 గా ఉంది. దేశవ్యాప్తంగా బంగారం ధరలు దాదాపుగా ఒకే స్థాయిలో ఉన్నప్పటికీ, నగరాలను బట్టి స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, డిమాండ్ మరియు సరఫరా వంటి అంశాలు ఈ వ్యత్యాసాలకు కారణమవుతాయి. మొత్తం మీద బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇది బంగారం యొక్క స్థిరమైన, నమ్మకమైన ఆస్తి అనే హోదాను మరింత బలపరుస్తోంది. బంగారం దాని మన్నికకు ప్రసిద్ధి చెందింది. అందుకే తరతరాలుగా ఆభరణాలుగా, పెట్టుబడిగా దీనిని భద్రపరుచుకుంటారు.

పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్ !

సామాన్యుడి జీవితంలో పొదుపు అనేది ఒక ముఖ్యమైన భాగం. కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయి భవిష్యత్తు అవసరాల కోసం దాచుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఒక గొప్ప పథకం. కోట్లాది మంది ఉద్యోగులు తమ భవిష్యత్తును సురక్షితం చేసుకోవడానికి ఈపీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే, అత్యవసర పరిస్థితుల్లో ఈపీఎఫ్ నిధులను ఉపసంహరించుకోవడం కొన్నిసార్లు సంక్లిష్టంగా మారుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి, ఈపీఎఫ్ఓ ఇప్పుడు ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. యూపీఐ, ఏటీఎం ద్వారా నగదు డ్రా.. ఇకపై ఉద్యోగులు తమ పీఎఫ్ డబ్బులను యూపీఐ మరియు ఏటీఎం ద్వారా సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు! ఇది వినడానికి ఎంతో సంతోషంగా ఉంది కదూ? ఈ కొత్త సదుపాయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కార్మిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కార్మిక శాఖ కార్యదర్శి సుమిత్రా దావ్రా ఒక ప్రముఖ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే మే లేదా జూన్ నెల నుండి ఈ కొత్త విధానం అమలులోకి రానుంది. అప్పటి నుండి, ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేయడానికి ఇకపై సుదీర్ఘ ప్రక్రియలను అనుసరించాల్సిన అవసరం లేదు. కేవలం యూపీఐ యాప్ లేదా ఏటీఎం కార్డు ఉంటే చాలు, క్షణాల్లో డబ్బు మీ చేతిలో ఉంటుంది. ఇక క్యూలు లేవు, కాగితపు పనులు లేవు! ప్రస్తుతం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి ఉద్యోగులు చాలా ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, ధ్రువీకరణ కోసం ఎదురు చూడటం, ఆ తర్వాత బ్యాంకు ఖాతాలోకి డబ్బు జమ కావడం.. ఇదంతా చాలా సమయం తీసుకునే ప్రక్రియ. అంతేకాకుండా, చాలా మందికి

ఆన్‌లైన్ ప్రక్రియల గురించి అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కానీ, యూపీఐ , ఏటీఎం సదుపాయం అందుబాటులోకి వస్తే ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి. యూపీఐ ద్వారా నిమిషాల్లో డబ్బు బదిలీ చేసుకోవచ్చు. ఏటీఎం ద్వారా ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇది నిజంగా ఒక గొప్ప మార్పు. ఈ కొత్త విధానంలో మరో ప్రత్యేకత ఏమిటంటే, లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకోవడానికి ఆటోమేటెడ్ సిస్టమ్ ఉంటుంది. అంటే, మీరు విత్‌డ్రా కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే, ఎలాంటి మానవ జోక్యం లేకుండా, సిస్టమ్ స్వయంచాలకంగా మీ అభ్యర్థనను ప్రాసెస్ చేస్తుంది. డబ్బును మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఇది ప్రక్రియను మరింత వేగవంతంగా సులభతరంగా చేస్తుంది. అంటే, మీరు మీ ఫోన్‌లోనే మీ పీఎఫ్ ఖాతాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఇది నిజంగా అద్భుత అవకాశంగా చెప్పొకోవచ్చు. ఈపీఎఫ్ఓ డిజిటలైజేషన్‌లో గణనీయమైన పురోగతి సాధించిందని సుమిత్రా దావ్రా తెలిపారు. దీని ఫలితంగా క్లెయిమ్ ప్రాసెసింగ్ సమయం కూడా కేవలం 3 రోజులకు తగ్గిందని ఆమె వెల్లడించారు.



కాలేయంలోని అదనపు కొవ్వును కరిగించడానికి బీట్‌రూట్

ఆరోగ్యకరమైన మరియు వ్యాధి లేని జీవితానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం దాని పోషక విలువ ఆధారంగా లెక్కించబడుతుంది. ఇది శరీరం యొక్క సరైన పని తీరుకు అవసరమైన అన్ని అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఏదేమైనా, కొన్నిసార్లు శరీరానికి కొన్ని ఆహార అవసరాలు ఉంటాయి, వాటికి అనుగుణంగా మార్చాలి. బీట్‌రూట్ ఒక స్వీట్ రూట్ వెజిటేబుల్, మరియు చాలా కొద్ది మంది మాత్రమే దీన్ని ఇష్టపడతారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా బీట్‌రూట్ సూపర్‌ఫుడ్ స్థాయికి పెరిగింది, ఎందుకంటే దాని పోషక లక్షణాలు ప్రజాదరణ పొందాయి. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, బీట్‌రూట్ జ్యూస్ ఆరోగ్యానికి చాలా మంచిది. బీట్‌రూట్ వంట చేయడం మరియు తినడం కంటే రసం తాగడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పోస్ట్‌లో మీరు రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడానికి కారణాలు ఏమిటో చూడవచ్చు. రక్తపోటును నిర్వహి స్తుంది బీట్రూట్ జ్యూస్ నైట్రేట్లను కలిగి ఉంటుంది, ఇవి రక్తంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చబడతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్త నాళాలను విస్తరించడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి సహాయ పడుతుంది, ఫలితంగా రక్తపోటు తగ్గు తుంది. ఒక అధ్యయనం ప్రకారం, ప్రతిరోజూ 250 మి.లీ బీట్రూట్ జ్యూస్ తాగే వ్యక్తులకు సిస్టోలిక్ మరియు డయాస్టొలిక్ రక్తపోటు తక్కువగా ఉన్నట్లు తేలింది. వృద్ధాప్యాన్ని వాయిదా వేస్తుంది చిత్త

వైకల్యాన్ని నివారించడానికి లేదా ఆలస్యం చేయడానికి అధిక నైట్రేట్ ఆహారం అవసరమని అధ్యయ నాలు చెబుతున్నాయి. నైట్రేట్‌లు వృద్ధులలో మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచడానికి సహాయపడతాయి మరియు నెమ్మదిగా అభిజ్ఞా క్షీణతకు సహాయ పడతాయి. బీట్ రూట్ రసం, నైట్రేట్లలో పుష్కలంగా ఉంటుంది, ముందు భాగంలో రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. పూర్వ లోబ్‌లు అభిజ్ఞా ఆలోచన మరియు ప్రవర్తనతో సంబంధం కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది బీట్‌రూట్ రసంలో తక్కువ కేలరీలు మరియు తక్కువ కొవ్వు ఉంటుంది. కాబట్టి, ఉదయం ఆరోగ్యంగా ఉండటానికి ఇది గొప్ప మార్గం. ఇది మీ రోజును ప్రారంభించడానికి కావలసినంత పోషకాలను మరియు శక్తిని పెంచుతుంది. పొటాషియం అధికంగా ఉంటుంది బీట్‌రూట్‌లు పొటాషియం, మినరల్స్ మరియు ఎలక్ట్రోలైట్‌లకు మంచి మూలం, ఇవి నరాలు మరియు కండరాలు సరిగా పని చేయడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ బీట్‌రూట్ రసం తాగడం వల్ల పొటాషియం స్థాయిలు స్థిరంగా ఉండటానికి సహాయ పడుతుంది. క్యాన్సర్ రాకుండా సహాయపడుతుంది బీట్రూట్‌లు నీటిలో కరిగే యాంటీ ఆక్సిడెంట్‌లు అయిన తమలపాకుల నుండి సరైన రంగును పొందుతాయి. ఒక అధ్యయనం ప్రకారం, కొన్ని క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా బీటాలిన్స్ కీమో-నిరోధించే లక్షణాలను కలిగి ఉన్నాయి. అవి శరీరంలోని అస్థిర కణాలను కనుగొని నాశనం చేయడానికి సహాయపడతాయి. కొవ్వును కరిగించి కాలేయాన్ని కాపాడుతుంది సరికాని ఆహారం, విషపదార్థాల కు గురికావడం మరియు అధిక మద్యపానం కాలేయ వ్యాధికి దారితీస్తుంది. బీట్ రూట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ బీటైన్ కాలే యంలోని కొవ్వు నిల్వలను నిరోధిం చడానికి లేదా తగ్గించడానికి సహాయ పడుతుంది.

గుడ్డులో శరీరానికి మంచి చేసే కొలస్ట్రాల్

తల్లిపాల తర్వాత అన్ని పోషకాలు కలిగిన ఆహారం ఏదైనా ఉందంటే అది గుడ్డు మాత్రమే అని చాలా మంది చెబుతుంటారు. అందుకే 'రోజు కొక గుడ్డు తినండి' అని డాక్టర్లు సలహాలిస్తుంటారు. గుడ్డులో తొమ్మిది రకాల ప్రోటీన్లు, శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు అనేకం ఉంటాయి. అందుకే గుడ్డు శరీరానికి మల్టీ విటమిన్‌గా పని చేస్తూ రోగ నిరోధక శక్తిని పెంచడానికి దోహదం చేస్తుంది. ఒక గుడ్డు సాధారణంగా 24 నుండి 26 గంటలలో ఏర్పడుతుంది. వీటిని వేయించి లేదా ఉడకబెట్టి తినవచ్చు. సంవత్సర మంతా అందుబాటులో ఉండే గుడ్లతో సులభంగా క్షణాల్లో వంట చేయవచ్చు. అటువంటి గుడ్డు గురించి ఆసక్తికర విషయాలను తెలుసుకుందాం. ప్రాచీన కాలం నుంచి మానవులు గుడ్లు తింటున్నారు. ప్రాచీన రోమన్లు పీఫౌల్ గుడ్లు, చైనీయులు పావురం గుడ్లను తినేవారని చరిత్ర చెబుతోంది. అయితే, గుడ్డు అనగానే మనకు మొదటగా గుర్తొచ్చేది కోడి గుడ్డు. కానీ, కేవలం కోడి గుడ్డే కాదు పిట్ట, బాతు, గూస్, టర్కీ గుడ్లు కూడా అనేక ప్రాంతాల్లో ప్రసిద్ధి. సుమారు 1-2 కిలోల బరువుతో ఉష్ట్రపక్షి, ఈము గుడ్లను కూడా కొన్ని ప్రదేశాల్లో ఆహారాల్లో తీసుకుంటారు. కేవియర్, హిల్సా వంటి చేపల గుడ్లను కూడా బయట విరివిగా ఉపయోగి స్తుంటా రు. వీటిలోని ఉత్తమ పోష కాలు రుచికరమైన వంట కాన్ని ఇస్తాయి. గుడ్లు అత్యం త పోషకమైన ఆహారాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. అవి చవకైన, అధిక నాణ్యత గల ఆహారంగా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా గుడ్డు లోపల తెలుపు రంగులో ఉండే పచ్చసొనలో ఎక్కువ ప్రోటీన్లు ఉంటాయి. ఇందులో విటమిన్ బి2 పుష్కలంగా లభిస్తుంది. గుడ్లలోని ప్రోటీన్ రక్తపోటును తగ్గించ డానికి, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి, కండర ద్రవ్యరాశిని పెంచడానికి సహాయ పడుతుంది.

అంతేకాక, దీనిలో విటమిన్ డి, బి6, బి12, జింక్, ఇనుము పుష్కలంగా లభిస్తుంది. దీంతో పాటు థైరాయిడ్ పనితీరు, రోగనిరోధక వ్యవస్థ, మానసిక ఆరోగ్యానికి యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేస్తుంది. అంతేకాక, మాక్యులర్ క్షీణత, కంటి సమస్యలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. గుడ్లలో అధిక కొలెస్ట్రాల్ ఉండటం వల్ల అనారోగ్య ఆహారంగా చాలా సంవత్స రాల పాటు పరిగణించ బడింది. అందుకే, అధిక మోతాదులో గుడ్డను తినడం కూడా మంచిది కాదని చాలా మంది చెబుతుంటారు. కానీ, ఇది వాస్తవం కాదంటున్నారు నిపుణులు. నిజం ఏమిటంటే మన శరీరం ఉత్సాహంగా పని చేయడానికి దీనిలోని కొలస్ట్రా ల్ చాలా అవసరం. కాబట్టి గుడ్డు తినడం వల్ల ఎటువంటి అనర్థాలు రావని గుర్తించు కోండి. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్కృతులలో, గుడ్డు సంతా నోత్పత్తి, పునర్జన్మకు చిహ్నం. ప్రపంచం లోని సమస్త జీవరా శులన్నీ ప్రారంభంలో గుడ్డు నుండే ఉద్భవించాయని రోమన్లు భావిస్తారు. గుడ్లు పొదగడం వల్ల కోళ్లు త్వరగా చనిపోతాయనే పుకారు ఎప్పటి నుంచో ఉంది. కానీ, వాస్తవానికి కోళ్లు క్షీరదా లు కానందున వాటికి గర్భాలు ఉండవు. కాబట్టి, కనుక ఇది మానవ పునరుత్పత్తి వ్యవస్థతో సమానం కాదు. వాణిజ్యపరంగా విక్రయించే గుడ్లు ఫలదీకరణం చెందవు. వారికి సరైన పోషకాలను అందిస్తేనే గుడ్లు పెడతాయి. కరోనా మహమ్మారి సమయంలో గుడ్డు అమ్మకాలు ఆకాశాన్నంటాయి. 1980 తరువాత మొదటి సారిగా 13 బిలియన్ల గుడ్డు అమ్ముడవ్వడం ఇదే తొలిసారి. అధిక డిమాండ్‌తో గుడ్ల ధర గణనీయంగా పెరగడానికి దారి తీసింది. గుడ్ల డిమాండ్ చారిత్రాత్మకంగా పటిష్టమైన ఆర్థిక విస్తరణలో బలంగా ఉంది. ఇతర ఆహారాలతో పోలిస్తే గుడ్డు చౌకగా దొరకడం కూడా అధిక డిమాండ్కు ఒక కారణంగా కూడా చెప్పవచ్చు. యూకేలో ఉత్పత్తి చేయబడిన 90% గుడ్లకు లయన్ ట్రేడ్మార్క్ (లయన్ ట్రేడ్‌మార్క్) ఉంటుంది. అన్ని కోళ్ళకు టీకాలు వేసి, సురక్షితంగా తగిన ప్రమాణాల మేరకు ఉంచబడతాయి.

రోగనిరోధక శక్తికి వెల్లుల్లి

పేగు పరాన్నజీవులు మీ జీర్ణశయాంతర ప్రేగులలో ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వారు శరీరంలో ఎక్కడైనా జీవించగలరు. కానీ వారు పేగు గోడలను కోరుకుంటారు. ఇవి సగం వండిన మాంసం, కలుషిత మైన నీరు లేదా చేతులు మరియు చర్మం ద్వారా గ్రహించబడతాయి. పేగు పరాన్న జీవుల అభివృద్ధికి పేలవమైన పరిశుభ్రత మరియు పరిశుభ్రత ప్రధాన కారణాలు. పేగు పరాన్నజీవులను రెండు ప్రధాన రకాలుగా విభజించవచ్చు. మొదటిది టేప్‌వార్మ్, సూదులు, నాలుక కీటకాలు మరియు పరాన్నజీవి పురుగులు (హెల్మిన్త్). మరొక రకం మానవ శరీరంలో గుణించి, తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న పిల్లలు మరియు పెద్దలు ఈ ఇన్ఫెక్షన్లకు ఎక్కువ అవకాశం ఉంది. వారు ఎటు వంటి లక్షణాలను చూపించకుండా సంవత్సరాలు జీవించవచ్చు. అయితే, ఈ సమస్య యొక్క లక్షణాలు కడుపు నొప్పి, విరేచనాలు, వికారం లేదా వాంతులు, మలబద్ధకం, మల దద్దుర్లు లేదా దురద, కడుపు నొప్పి లేదా సున్నితత్వం, అలసట, బరువు తగ్గడం మరియు ప్రేగు కదలి కలు. ఈ సమస్యను తగ్గించడానికి చాలా మందులు వచ్చాయి. ఇంకా వీటిని సహజ మార్గాల్లో పారవేయవచ్చు. ఇది ముఖ్యంగా శరీరం నుండి పరాన్నజీవులను బహి ష్కరించడానికి ఉపయోగిస్తారు. వెల్లుల్లిని ఊర గాయగా ఉపయోగించవచ్చు లేదా మీ రోజువారీ ఆహారంలో చేర్చవచ్చు.

పోలవరం సందర్శనలో సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం ఏ స్థితిలో ఉంది? నిర్మాణం పనులు తదితర విషయాలను పోలవరం ప్రాజెక్టు అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులు సీఎం చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాజానగరం బత్తుల బలరామకృష్ణ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. గురువారం ప్రాజెక్టు వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

టైమ్స్ దినపత్రిక విలేకర్ కొల్లి రాజుకు మాతృ వియోగం

పరామర్శించిన రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: టైమ్స్ దినపత్రికలో సీనియర్ విలేకరుగా పనిచేయుచున్న కొల్లి రాజు తల్లి శేషారత్నం(73) మంగళవారం మృతిచెందారు. శేషారత్నం మృతి విషయం తెలుసుకున్న రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు కాండ్రు శ్రీనువాసు, చుండ్రుబుజ్జియ్య, ఎంపిటిసి సత్తిబాబు,తెలుగు మహిళ ఫణమ్మ,కొత్తపల్లి కృష్ణ,మద్దాల కొండలరావు, కుచ్చర్ల చంటి,మద్దాల శ్రీను,రాపాక బాబు, జగజీవన్ రామ్ యూత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

విద్యాశాఖ అధికారి డీఈవో కార్పొరేట్ విద్య మాఫియా పైన స్పందించాలి

- విద్యా సంవత్సరం సంబంధించి ఇప్పుడే పుస్తకాల కొనాలని తల్లితండ్రులకు హుకం జారీ..
- పుస్తకాలను డోర్ డెలివరీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు
- ముందస్తు రిజర్వేషన్ ఫీజు పుస్తకాల కొనుగోలు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు క్రమశిక్షణ లేకుండా వ్యవహరిస్తున్న వారిమీద అధికారులు చర్యలు తీసుకోవాలి,జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్పొరేట్ విద్య మాఫియా పైన స్పందించాలి అని ఎస్. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీచైతన్య నారాయణ , భాష్యం ,ఆక్స్‌ఫర్డ్, రవీంద్రభారతి , శ్రీ ప్రకాష్ కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యులు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఇప్పటినుంచే రేపు సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 5వేల రూపాయలు రిజర్వేషన్ డబ్బులు వసూలు చేస్తూ, పుస్తకాలు కొనుక్కోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హుకం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రారంభ సమయానికి ఇంకా 3 నెలలు గడువు ఉన్నప్పటికీ ఫిబ్రవరి మాసం నుంచే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ పుస్తకాలు కొనుగోలు చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను జొమాటో స్విగ్గీ ఫ్లిప్కార్ట్ ఇలాంటి వాటిలో పుస్తకాలను ఇళ్లకు పంపిస్తామని కార్పొరేట్ విద్యాసంస్థలు ఒక మాఫియా లాగా చేస్తున్నారు.. పుస్తకాలు విద్యాసంస్థలలో అమ్మితే జిల్లా విద్యాశాఖ అధికారులు వాటిని పట్టుకొని విద్యాసంస్థలకు ఫైన్లు వేస్తూ రూపంలో సీజ్ చేస్తున్నారని ఇలా ఆన్లైన్ ద్వారా ఇళ్లకు పంపితే ఎవరు ఏమి చేయలేరని పద్ధతుల్లో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు ఒక మాఫియాను అనంతపురంలో తెరలేపారు, జిల్లా డీఈవో దీనిపైన స్పందించి తక్షణమే విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా ప్రతి విద్యార్థితో రేపు సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే రిజర్వేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న చిన్న చితక ఉద్యోగస్తులను ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రతి ఏరియాలలో కాలనీలలో మండల కేంద్రాలలో పట్టణ కేంద్రాలలో ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్లు ప్రారంభిస్తున్న జిల్లాలో ఉన్న ఎంఈఓలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.తక్షణమే ముందస్తు అడ్మిషన్లు ఆపాలని, రేపు విద్యా సంవత్సరం సంబంధించి రిజర్వేషన్ ఫీజు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, పుస్తకాలు ఇప్పుడే కొనుగోలు చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ఈ మూడు సంఘటనల పైన విచారణ జరిపించి తక్షణమే విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో డీఈఓ కి ముందస్తు రిజర్వేషన్ ఫీజు కట్టించుకున్న రిసిప్లు పుస్తకాలు కొనుగోలు చేసిన ఆధారాలు,ఆన్లైన్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్న పుస్తకాలతో సహా అందజేస్తామని తెలిపారు. ఇప్పటికైనా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు రిజర్వేషన్ ఫీజులు పుస్తకాలు కొనుగోలు ఆపకపోతే పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజ మాన్యులను హెచ్చరించారు.

పాస్టర్ ప్రవీణ్ కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు

- ఎవరి దగ్గరైనా ఆధారాలుంటే లిఖితపూర్వకంగా ఇవ్వండి
- విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులపై చర్యలు
- ప్రతిఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై 174 సీఆర్.పి.సి సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్ చెప్పారు. పాస్టర్ మృతికి చింతిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు.బుధవారం సాయంత్రం స్థానిక మహిళా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ, చాలా సున్నితమైన ఈ కేసును పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. త్వరలోనే నిజానిజాలను వెలికి తీస్తామన్నారు. పాస్టర్ ప్రవీణ్ బండిమీద వస్తుండగా రెండు చోట్ల వీడియో ఫుటేజ్ లు బయటకు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కొవ్వూరు టోల్ ప్లాజా దగ్గర అలాగే కొంతమూరు – ఆటోనగర్ మధ్య నయర పెట్రోల్ బంకు దగ్గర పాస్టర్ ప్రవీణ్ బండి నడుపుతూ వెళ్లడం కన్పించిందని ఆయన వివరిస్తూ,ఆ రెండు ఫుటేజ్ లను స్క్రీన్ పై ప్రదర్శించారు.ప్రస్తుతానికి లభించిన ఈ రెండు ఆధారాలతో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా సిసి ఫుటేజ్ లను దర్యాప్తు బృందం సేకరించి పరిశీలిస్తుందని తెలిపారు.డిఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం పని చేస్తోందని తెలిపారు.ఏ ఒక్క అనుమానాన్ని కూడా విడిచిపెట్టకుండా అన్నింటిని క్రోడీకరించి, అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. ఎలాంటి అనుమానాలున్నా,అందుకు తగ్గ ఆధారం దర్యాప్తు బృందానికి లిఖిత పూర్వకంగా ఇచ్చి, దర్యాప్తుకి సహకరించాలని ఆయన కోరారు. ఈ కేసులో అన్ని విషయాలను ఒకటికి రెండు సార్లు పరిశీలిస్తూ,దర్యాప్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ స్పష్టంచేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో, పోస్టులు పెట్టడం చట్టవ్యతిరేక మని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ స్పష్టం చేసారు. వీటన్నింటినీ పరిశీలిస్తున్నామని, చట్టం అన్నీ గమనిస్తూ ఉంటుందని ఆయన తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు ఉన్నాయని గుర్తిస్తే, వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. శాంతియుత వాతావరణంలో మనందరం బతికేలా ప్రతిఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన కోరారు. అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు,డిఎస్పీ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ నూతన పదవులకు నియామక పత్రాలు

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: దేశంలో 53 శాతం ఉన్న బీసీ, ఓబిసిల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని,వారికి బడ్జెట్ కేటాయింపులు కూడా అరకొరగానే ఉంటుందని అఖిల భారత ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విమర్శించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 52శాతం ఉన్న ఓబిసిలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేసారు. మండల్ కమీషన్ సిఫారసుల్లో 27 శాతం రిజర్వేషన్ అమలు తప్ప ఇంకా పెండింగ్‌లో ఉన్న 27 శాతం సిఫారసులను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. జిడిపి వృద్ధి రేటులో ఓబిసిలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారికి 75 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎంబిసి, ఎఫ్‌డిసిలకు 250 కోట్లు రుణాలు ఇచ్చేందుకు బడ్జెట్ కేటాయించాలని, బీసీలకు కూడా విదేశీ విద్య పథకాన్ని వర్తింప చేయాలని విజ్ఞప్తి చేసారు. జాతీయ ఓబిసి స్కాలర్ షిప్ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. బీసీలు కూటమి ప్రభుత్వానికి వెన్నెముకగా ఉన్నందున వారి సంక్షేమానికి పథకాలన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం తణుకు సత్యవరప్రసాద్, కణితి మల్లేశ్వరి, వెంకట రామకృష్ణ, శిరీష, మురపాక పద్మ, గుంటముక్కల శ్రీనివాస్‌లను వివిధ పథవుల్లో నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందచేశారు.

చలివేంద్రం ప్రారంభం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: సి.పి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక డీలక్స్ సెంటర్ హీరో షోరూం ముందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని రోటరీ క్లబ్ రాజమండ్రి సిటీ అధ్యక్షులు నరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా రోటేరియన్ నరసింహారావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సి.పి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు రాజమండ్రి తో పాటు ఊబలంక లో కూడా చేయడం అభినందనీయమ న్నారు.వృద్ధాశ్రమం ,గోసాల, మహిళలకు కుట్టు శిక్షణ, కోదండ రామాలయం నిర్వహణ సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయన్నారు.అలాగే రాజ మండ్రిలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా దాహార్తుల కోసం ప్రతిరోజు మజ్జిగ,రక్షిత మంచినీరు పంపిణీ చేస్తామని సిపి రెడ్డి హీరో అధినేత చింతా ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డ్రైవర్ సిటీ సభ్యులు నూలి శివ, మత్తల శ్రీనివాసు, సిహెచ్ ప్రసాద్ రెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బోర్లగడ్డ మురళి, మెహర్ మధు ,సైకిల్ మెకానిక్స్ అసోసియేషన్ నుండి సూరిబాబు,వీరబాబు, సత్యనారాయణ మరియు హీరో షోరూం సిబ్బంది సీపీ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన బత్తుల వెంకటలక్ష్మి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అంద´జేశారు. సీతానగరం గ్రామానికి చెందిన సంగిశెట్టి సత్యవతికి రూ.50,800/-, మట్టా మణిసాయి దుర్గకి రూ.41,224/-, కొండ్రపు రమణమ్మకు రూ.47,378/-, అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సత్య ప్రసాద్

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :సీతానగరం మండలంలో రాపాక గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ కొల్లి రాజు మాతృ మూర్తి శేషారత్నం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీతానగరం మండల స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బండి సత్యప్రసాద్,వివి టీవీ రిపోర్టర్ ఆరాధ్యుల సాయి,సన్ ఫ్లవర్ పేపర్ రిపోర్టర్ మెరిపో రమేష్, జీటీవీ రిపోర్టర్ నల్లి పెద్దబాబు,దివ్యదర్శని పేపర్ రిపోర్టర్ తాతపూడి బెంజిమెన్,ప్రజాశక్తి రిపోర్టర్ చెరుకూరి సురిబాబు,విశ్వం వాయిస్ రిపోర్టర్ రత్నరాజు,పెన్ పోరాటం రిపోర్టర్ ధారా జీవన్ బాబు,కోస్తా ఎన్కౌంటర్ రిపోర్టర్ బందిల దుర్గాప్రసాద్,సత్యాగ్రహం పేపర్ రిపోర్టర్ సనమండ్ర లాజరు తల్లి మరణించడంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న కొల్లి రాజును పరామర్శించి ఓదార్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యప్రసాద్ శేషారత్నం మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా జర్నలిస్టుల తరుపున అండగా ఉంటామని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ తరఫున తగిన ఆర్థిక సహకారాన్ని అందిస్తామని అధ్యక్షుడు బండి సత్య ప్రసాద్ అన్నారు.

సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సిబ్బందికి రెండు నెలల వేతనాలు అందజేత



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : గతంలో సుమారు 24 నెలలకు పైగా జీతాలు నీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సత్యసాయి ఉద్యోగులకు ఎమ్మెల్యే బలరామకృష్ణ అండగా నిలిచారు. జీతాలు లేక జీవితాలు దుర్భరంగా మారి కష్టాలు పడుతున్న ఉద్యోగులను చూసి చలించిపోయారు. ఉద్యోగుల జీతాల సమస్యను జీవితాల సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన సంగతి మనందరికీ తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లనులి పలు పర్యాయాలు కలిసి సత్యసాయి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించారు. ముఖ్యంగా గ్రామీణ నీటి సరఫరా సక్రమంగా ముందుకు సాగించడానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ఆయన కార్యాలయంలోనే భేటీ అయ్యి సత్య సాయి ఉద్యోగుల జీతాల సమస్య పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషితో సిబ్బందికి రెండు నెలలు జీతాలు మంజూరు చేయించి నేడు రాజమండ్రి ఆర్ %ఉ% బి గెస్ట్ హౌస్ నందు వారికి జీతాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి చేతుల మీదుగా చెక్కును రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అందజేశారు.

శ్రీశ్రీశ్రీ వేగులమ్మ అమ్మవారి సంబర మహోత్సవంలో పాల్గొన్న బత్తుల

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో ఘనంగా జరిగిన శ్రీశ్రీశ్రీ వేగులమ్మ అమ్మవారి సంబర మహోత్సవంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బత్తుల వెం కటలక్ష్మిని మహిళలు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జన సేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

మండల కేంద్రంలో పోలవరం స్పెషల్ డిప్యూటీ ఆధ్వర్యంలో జరిగిన స్ట్రక్చర్ వేల్యూ గ్రామసభ

కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో, కూనవరం గ్రామంలోని పోలీస్ గ్రౌండ్ వద్ద 27-03-2025, గురువారం రోజు పోలవరం స్పెషల్ డిప్యూటీ అధికారి నజరయ్య, మండల రెవెన్యూ అధికారి కే శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసిత స్ట్రక్చరల్ వాల్యూషన్ చెందిన గ్రామసభ జరిగినది. ఈ గ్రామ సభలో కూనవరం,టేకులబోరు గ్రామాలకు చెందిన పోలవరం నిర్వాసితులు , స్ట్రక్చర్ వేల్యూషన్ సంబంధించిన అవార్డు నోటీసులు, సంబంధిత ఆధారపత్రాలను సమర్పించారు. ఎవరికైనా స్ట్రక్చర్ వేల్యూషన్లో అభ్యంతరాలు ఉన్న వారు అభ్యంతరాలు వినతి పత్రాల రూపంలో తెలిపారు. అభ్యంతరాలు వినతిపత్రాలను, పోలవరం స్పెషల్ డిప్యూటీ అధికారినజరయ్య, మండల రెవెన్యూ అధికారి కే. శ్రీనివాసరావు స్వీకరించారు. త్వరలోనే అభ్యంతరాలను పరిష్కారం చేస్తామని తెలిపారు. ఎవరికైతే స్ట్రక్చర్ వేల్యూషన్ పైన ఎటువంటి అభ్యంతరాలు లేని నిర్వాసితులు స్ట్రక్చర్ వేల్యూషన్ సంబంధించిన పత్రాలను సమర్పించి, సంతకాలు చేశారు. ఈ గ్రామ సభలో కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే తెల్లం

పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

ఎటపాక/ భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాద్రిలో కొలువైన శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవాలయం అభివృద్ధికి రూ.35 కోట్ల నిధులు విడుదల చేసిన రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలుపుతూ దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఆశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు చిన్ని , భద్రాచలం సీనియర్ నాయకులు తాల్లపల్లి రమేష్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు నవాబ్ , తదితరులు పాల్గొన్నారు.

నేడు ఘనంగా ముత్యాలమ్మ జాతర ప్రారంభం

పురుషోత్తపట్నం పంచాయతీ శ్రీరాంనగర్ కాలనీలో ఆలయ కమిటీ అధ్యక్షులు పంతాడి అంజి ఆధ్వర్యంలో



ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని పురుషోత్తపట్నం పంచాయతీ శ్రీరాంనగర్ కాలనీలోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో జాతర మహోత్సవం నేడు ప్రారంభించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు పంతాడి అంజి ఒక ప్రకటనలో తెలిపారు. ఎటపాక మండలంలోని శ్రీరాం నగర్ కాలనీలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ఈనెల 28న ప్రారంభమై 29, 30 తేదీలలో అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పంతాడి అంజి తెలిపారు. జాతర మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కమిటి సభ్యులు తెలిపారు. నేడు హోమం , బలిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అందరూ హాజరై అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పంతాడి అంజి , ఉపాధ్యక్షులు వేముల సంతోష్ , కార్యదర్శి పొదిలి నగేష్ , కమిటీ సభ్యులు గుంజ కృష్ణ , మేడపాటి దుర్గ , మద్దిల రాముడు , రేపోలు కుమారస్వామి , మద్దిల రామారావు , నక్క ప్రవీణ్ , చదలవాడ సాయి , మసకపల్లి శంకర్ , గుంజ కేశవ తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోట దేవదానం ప్యానల్ గెలుపు

భద్రాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు , న్యాయవాదులు

ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం గెలుపొందారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరగగా కోట దేవదానం 7 ఓట్ల మెజార్టీతో టి చైతన్యపై విజయం సాధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఎన్నిక కాగా ప్యానెల్ మెంబర్లు వైస్ ప్రెసిడెంట్ గా సున్నం రమేష్ , జాయింట్ సెక్రెటరీగా పూసల శ్రీనివాసచారి , కోశాధికారిగా పేరాల నాగరాజు , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా బండి రాంప్రసాద్ , లైబ్రరీగా చందా హనుమంతరావు , మహిళా రిప్రజెంటేటివ్ గా పులుసు తరుణి విజయం సాధించారు. మొత్తం 95 ఓట్లు పోలవగా కోట దేవదానంకు 51 ఓట్లు , టి చైతన్యకు 44 ఓట్లు పడ్డాయి. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన న్యాయవాదులను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు , సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు , కోర్ట్ సిబ్బంది , ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జూనియర్ డాక్టర్ నాగాంజలి ఆరోగ్య స్థితిపై హెల్త్ బులిటెన్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రాజా డిమాండ్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆత్మహత్య యత్నానికి పాల్పడిన జూనియర్ డాక్టర్ నాగాంజలి ఆరోగ్య స్థితిపై కిమ్స్ బొల్లినేని యా. జమాన్యం తక్షణమే హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రాజా డిమాండ్ చేశారు. కిమ్స్ బొల్లినేని ఎదుట ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు.ఆస్పత్రి మెట్లపై పెద్ద సంఖ్యలో విద్యార్థులు కూర్చుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ నాగాంజలి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మూడు రోజులైందని గుర్తు చేశారు. ఇప్పటి వరకూ ఆరోగ్య స్థితి గతులను యాజమాన్యం అధికారికంగా విడుదల చేయక పోవటం ఆమె కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోందని అన్నారు. ఆమెను చూసేందుకు సైతం తల్లి దండ్రు లను అనుమతించకపోవటం శోచనీయం అన్నారు. కార్పొరేట్ సంస్థలో నిబంధనల ఉల్లంఘనకు తాజా ఘటన నిదర్శనమని అన్నారు. ఆస్పత్రులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు ఇంజెక్షన్లు ఇచ్చే అవకాశం లేదని, మోతాదుకు మించి ఎవరు... ఎలా. ఇచ్చారని ప్రశ్నించారు. ఆస్పత్రిలో వరుస పరిణా మాల నేపథ్యంలో పాలనా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో మహిళలపై జరుగుతున్న వేధింపులను జూనియర్ డాక్టర్ నాగాంజలి సూసైడ్ నోట్ దర్పణం పడుతోందని అన్నారు. ప్రభుత్వమూ అదే విధంగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాస్కర్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జ్యోతి, ఎస్ఎఫ్ జిల్లా నాయ కులు కనక, జోసెఫ్, మేఘన,మౌళి, తేజ, ఆసిఫ్, నాగచైతన్య, దీపక్, హేమంత్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాకలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

- తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో
- పార్టీ సభ్యత్వ కార్డే అసలైన గుర్తింపు కార్డు
- సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, కిలారి వెంకటేశ్వరరావు



ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : తెలుగుదేశం కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వ కార్డే అసలైన గుర్తింపు కార్డు అని , దాని ద్వారా లభించే గౌరవం ఎంతో విలువైనదని టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు , జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి , విజయభాస్కర్ ఆదేశాల మేరకు గురువారం ఎటపాక మండల కేంద్రంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వ కార్డులను సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, కిలారి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బూత్ ఇన్చార్జీలకు, టిడిపి ముఖ్య నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకే అందాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఉగాది నుంచి టిడిపి ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రారంభించ నుందన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించి, ప్రతి ఒక్కరి ఆదాయం పెంచి, తద్వారా రాష్ట్ర తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. టీడీపీ సభ్యత్వాన్ని మించిన గుర్తింపుకార్డు మరోకటి ఉండదని , తెలుగుదేశం కుటుంబ సభ్యులుగా మనల్ని గర్వపడేలా చేసేది సభ్యత్వం కార్డేనని అభిప్రాయపడ్డారు. మండల , గ్రామనాయకులు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు చేరేలా చూడాలని, అవసరమైతే ఇంటింటికీ తిరిగి కార్డులు పంపిణీ చేసి , కూటమి ప్రభుత్వ పనితీరుపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. రంపచోడవరం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో ఎటపాక మండలం 5405 సభ్యత్వాలతో రెండవ స్థానంలో నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, పాటి సంపత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నలజాల మధు, ఐటీడీపీ మండల చాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లే శ్వరరావు, దుద్దుకూరి సతీష్, పూరేటి వెంకటేశ్వ రరావు, బలుసు సుబ్బారావు , నలజాల శ్రీనివాస్, బానోత్ సక్రు , ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, దానే రాజు, చేకూరి రమేష్ , భానోత్ అశోక్, బానోత్ సేటియా, చేకూరి సత్య నారాయణ, చేకూరి రామకృష్ణ, రెడ్డిబోయిన సాయిబాబు, సరిహద్దు వెంకన్న, ఉండేటి వెంకన్న, చీదరగడ్డ ఏడుకొండలు, గుమ్మడి నరసింహారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, పేరాల వెంకన్న , దనిశెట్టి సత్యనారాయణ, నడిపింటి.వెంకన్న, దుద్దుకూరి నవీన్, లంకపెల్లి సత్యనారాయణ, లకమల్ల వెంకటేశ్వర్లు, వలపర్ల మహేష్, రాజేష్, సురేష్, గుమ్మడి సాయికిరణ్, సురేష్, దుద్దుకూరి రాము, పాలడుగు నవీన్, ముప్వ సందీప్, దాడి రామకృష్ణ , రాసాల మధు , సద్దెనపు సత్యనారాయణ , సిలివేరు నరేష్ , తదితరులు పాల్గొన్నారు

ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేసి.. దోషులను కఠినంగా శిక్షించాలి

ఇది క్రైస్తవులను అణచివేసే కుట్ర
ఓట్లు కోసం మా దగ్గరకు వస్తారు
ఈ దేశంలో మతస్వేచ్ఛ లేదా?
బీమండిపడిన బర్రే కొండబాబు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన మతస్వేచ్ఛ దేశంలో లేదా అని రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు ప్రశ్నించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్కడో ఉత్తరప్రదేశ్,ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి హత్యలు జరిగినట్లు మనం వినేవార మని, ఇప్పుడు ఇక్కడ కూడా జరగడం దురదృష్టకరమని అన్నారు.తేనె తుట్టెలాంటి పాస్టర్ల జోలికి వెళితే వెళ్ళిన వారికే నష్టమని హెచ్చరించారు.ప్రజాప్రతినిధులు ఈ వర్గాల ఓట్లు కోసం వెళ్తారని,వారి రక్షణ మాత్రం పట్టించుకోరని మండిపడ్డారు.దైవ సేవ చేసేవారిని కుట్ర పూరితంగా హత్యలు చేయవద్దని హితవు పలికారు.ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బర్రే కొండబాబు డిమాండ్ చేశారు.లేదంటే ఆ వర్గాల నుంచి తిరుగుబాటు మొదలవుతుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

నాగాంజలి బ్రెయిన్ రికవరీ అనుమానాస్పదం

- ఇంప్రూవ్ మెంట్ ఛాన్స్ తక్కువ
- హెల్త్ బులిటెన్ లో కిమ్స్ వైద్యులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగాంజలి ఆరోగ్య పరిస్థితిపై గురువారం రాత్రి 8 గంటలకు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. ఈసందర్భంగా చీఫ్ కార్డియాలజిస్ట్ డా రామరాజు మీడియాతో మాట్లాడుతూ మా దగ్గర అడ్మిట్ అయిన నాగాంజలి వేకురోనీమ్ అనే పాయిజన్ తీసుకోవడం వలన మజిల్స్ దెబ్బతిని వెంటిలేటర్ మీద ఉందని, బ్లీడింగ్ ఆగిపోవడం వలన బ్రెయిన్ కి డామేజ్ అవ్వడంతో వెంటిలేటర్ సపోర్ట్ తో డైలీ మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. ఎం ఆర్ ఐ స్కానింగ్ కూడా చేశామన్నారు.

మిగతా అవయవాలు రికవరీ అవుతున్నప్పటికీ బ్రెయిన్ రికవరీ లేటుగా ఉందని,బిపి అన్నీ బాగానే ఉన్నాయని,రికవరీ అనుమానాస్పదంగా ఉందని, అది ఎలా మారుతుందో చెప్పలేమని, నేచురల్ గా రికవరీ అవ్వాలి తప్ప ,ఎస్యూరెన్స్ ఇవ్వలేమని ఆయన స్పష్టం చేసారు.మరో వైద్యుడు మాట్లాడుతూ బ్రెయిన్ డామేజ్ ఎక్కువగా ఉందని, ఇంకా బ్రెయిన్ డెడ్ అవ్వలేదని తెలిపారు.

రికవరీ ఛాన్స్ తక్కువ ఉందన్నారు. వెంటిలేటర్ సపోర్ట్ తో ఉన్నప్పటికీ ఇంప్రూవ్ మెంట్ ఛాన్స్ తక్కువనే చెప్పాలని ఆయన అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాలది కచ్చితంగా హత్యే

- మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: పాస్టర్ ప్రవీణ్ పగడాలది కచ్చితంగా హత్యేనని మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ ఆరోపించారు.రాజీవ్ గాంధి కళాశాల సమావేశమందిరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు వచ్చిన సమాచారం మేరకు ఈ విషయాన్ని చెబుతున్నానని అన్నారు. పోస్టుమార్టం టీం నుండి పోలీస్ శాఖ వరకు తనకు ఉండాల్సిన ఇన్ ఫార్మర్లు తనకూ ఉంటారని వారిచ్చిన వివరాలను బట్టి ఈ విధంగా నిర్ధారణకు వచ్చానని చెప్పారు.నేనేం తక్కువ వాడిని కాదు, కొవ్వూరు మలకపల్లి హత్య కేసులో ఆరు నెలల తర్వాత పూడ్చిపెట్టిన బాడీని బయటికి తీసి. రీపోస్టుమార్టం చేయించిన వాడిని. పోస్ట్ మార్టం రిపోర్ట్ ని తారుమారు చేద్దామని చూస్తే ప్రభుత్వ అధికారులు. కచ్చితంగా శిక్ష అర్హులవుతారని హర్షకుమార్ హెచ్చరించారు. తాను ఈ విషయాన్ని కాంగ్రెస్ అగనేత రాహుల్ గాంధీ దృష్టికి కూడా తీసుకుని వెళుతున్నానని ఆయన తెలిపారు.ప్రవీణ్ పగడాల హైదరాబాద్ నివాసి. అందుకే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నానని, హైదరాబాద్ నుండి ఒక సిన్సియర్ ఆఫీసర్ తో ఈ సంఘటన పైన దర్యాప్తు చేయించాలని హర్షకుమార్ విజ్ఞప్తి చేశారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నగరంలో రోడ్డుకి ఇరువైపులా చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పలువురికి నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా గొడుగులు బహుకరించారు. గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన గొడుగుల ను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమం కోసం స్వర్ణాంధ్ర రాంబాబు చేస్తున్న సేవలు అమూల్యమని అన్నారు. నగరంలో చిరు వ్యాపారం చేసుకునే వారందరికీ గొడుగులు ఉచితంగా అందిస్తు వారికి ఎండ నుంచి వాన నుంచి రక్షణ కల్పిస్తు స్వర్ణాంధ్ర ఆదర్శనీయమని సేవలందిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ రోడ్డు కిరువైపులా చిరు వ్యాపారుల కోసం గొడుగులు ఉచిత రీతిన అందిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గొడుగులు కావలసినవారు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు ఫోటోలతో లాలాచెరువులోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ కార్యాలయాన్ని స్వయంగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ మొఖమాటి సత్యనారాయణ ,మజ్జి రాంబాబు, కోసూరి చండీప్రియ , తెదేపా నాయకులు ఉప్పులూరి జానకిరామ్, అజ్జరపు రమేష్ , కాశి తదితరులు పాల్గొన్నారు.

రకుల్ హై వోల్టేజ్ గ్లామర్ డోస్..

బెడ్డుపై అలా.. రకుల్‌ప్రీత్ సింగ్ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ సినిమాల్లో తన నటనతో మెప్పించి, వరుస విజయాలతో ఒకప్పుడు నెంబర్ వన్ రేసులో కొనసాగింది రకుల్‌ప్రీత్ సింగ్ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ సినిమాల్లో తన నటనతో మెప్పించి, వరుస విజయాలతో ఒకప్పుడు నెంబర్ వన్ రేసులో కొనసాగింది. నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధృవ లాంటి బ్లాక్‌బస్టర్లతో తెలుగులో స్టార్‌డమ్ అందుకున్న రకుల్, బాలీవుడ్‌లోనూ పలు క్రేజీ సినిమాలు చేసింది. కానీ ఈ మధ్య అమ్మడికి సౌత్ లో పెద్దగా అవకాశాలు రావడం లేదు. నటనతో పాటు మోడ్రన్ ట్రెండీ లుక్స్, ఫిట్‌నెస్, స్టయిలింగ్‌లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దానికి మ్యాచ్ అయ్యేలా హెయిర్ స్టయిల్, మేకప్ సింపుల్ గానే ఉండి కూడా స్టైలిష్‌దనాన్ని ఎక్కువగా చూపించింది. ఈ ఫోటోల్లో రకుల్ బెడ్‌పై లూస్‌గా రిలాక్స్ అవుతూ సరదాగా నవ్వుతూ, ఎక్స్‌ప్రెషన్లతో ప్యూర్ ఫన్ వైబ్ ఇస్తోంది. నవ్వుతో కూడిన క్యాప్షన్ పెట్టిన ఆమె జీవితాన్ని ఎంజాయ్ చేయాలన్న ఆలోచనను పంచుకుంది. ఈ లుక్‌లో ఆమె ధరించిన జ్యూవెలరీ, రింగ్స్, ఫుట్‌వేర్ అన్నీ వర్సేస్ స్టైల్‌కు తగ్గట్టు ఉండడం ప్రత్యేక ఆకర్షణ. స్టైలింగ్‌ను అంషికా నిర్వహించగా, ఫోటోలు బ్యూటిఫుల్‌గా క్లిక్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. రకుల్ స్మైల్, స్టయిలిష్ పోజులు చూసిన నెటిజన్లు కామెంట్ సెక్షన్‌లో హార్ట్ ఎమోజీలతో, "క్యూటీ!", "గ్లామ్ గర్ల్!" అంటూ ఫ్లడ్ చేస్తున్నారు.

ఈ పెద్ది చిట్టిబాబుని డామినేట్ చేస్తాడా..?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ తర్వాత చేస్తున్న సినిమా బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు టైటిల్ గా పెద్ది అని పెట్టారు. నేడు చరణ్ బర్త్ డే సందర్భంగా టైటిల్ ఇంకా ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. పెద్దిగా రామ్ చరణ్ ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే అరాచకం అనిపించేశాడు. పర్ఫెక్ట్ మాస్ లుక్ తో పోస్టర్ తోనే ఫ్యాన్ ఫీస్ట్ అయ్యేలా సినిమాను ప్లాన్ చేస్తున్నాడు బుచ్చిబాబు. అసలు పెద్ది పోస్టర్‌తోనే సూపర్ హై వచ్చేలా చేశాడు. అందుకే ఇలా రిలీజై అయ్యిందో లేదో అలా సెన్సేషన్ రెస్పాన్స్ అందుకుంది. మెగా ఫ్యాన్స్ అయితే ఈ పోస్టర్ తోనే పూనకాలు లోడింగ్ అనేస్తున్నారు. ఉప్పెనతో తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టి తన డైరెక్షన్ టాలెంట్ ప్రూవ్ చేసుకున్నాడు బుచ్చి బాబు. ఇక తన రెండో సినిమానే గ్లోబల్ స్టార్ తో చేస్తున్నాడు. సినిమా కథ ఎంత బాగా వచ్చుంటే చరణ్ ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ చెప్పాడన్నది అర్థం చేసుకోవచ్చు. పెద్ది సినిమా పీరియాడికల్ స్పోర్ట్స్ కథతో వస్తుంది. సినిమాలో చరణ్ ఆట కూలీగా కనిపిస్తాడని టాక్. పెద్ది ఫస్ట్ లుక్ చూస్తే రంగస్థలం చిట్టి బాబు గుర్తు రాక మానదు. ఐతే అది విలేజ్ బ్యాక్ డ్రాప్ కథ. చరణ్‌లోని అసలు నటుడిని పరిచయం చేసింది రంగస్థలం తోనే.. అప్పటి నుంచి చరణ్ అదరగొట్టేస్తున్నాడు. రంగస్థలం చిట్టి బాబు పాత్ర ఇప్పటివరకు చరణ్ కెరీర్ బెస్ట్ అనేస్తారు. ఐతే పెద్ది సినిమాలో చరణ్ తన పాత్రతో చిట్టి బాబుని డామినేట్ చేస్తాడా అన్న డౌట్ మొదలవుతుంది. సినిమా కథనాలు ఎలా ఉన్నా ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ని వదిలి ప్రజెక్ట్‌పై అంచనాలు పెంచాడు బుచ్చి బాబు. రంగస్థలంలో చిట్టి బాబు విధ్వంసం చేయగా ఈ పెద్ది ఆ చిట్టు బాబుని డామినేట్ చేస్తాడా అన్నది చూడాలి. ఆట కూలీగా చరణ్ గెటప్పు, లుక్కు అదిరిపోయింది. క్యారెక్టరైజేషన్ కూడా వేరే లెవెల్ అనేలా ఉంటుందట. సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమా గురించి నిర్మాత రవి శంకర్ కూడా టీజర్ లో ఒక్క షాట్ కోసమే 1000 సార్లు చూస్తారని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశారు.

నీల్ పై ఈ నిందలు తగునా?

ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోపై భారీ అంచనాలున్న నేపథ్యంలో, తాజా పరిస్థితుల్లో ఈ సినిమా ఆలస్యం గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంక్రాంతికే రిలీజ్ అని మొదట క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే సలార్ 2 త్వరలోనే అంటూ మరో రకమైన వార్తలు కూడా బాగా వైరల్ అయ్యాయి. సినిమా క్యాన్సిల్ అని టాక్ వచ్చిన ప్రతీ సారి మస్కర్స్ అయితే సలార్ 2 ఉంటుందని ఏదో ఒక విధంగా హింట్ అయితే ఇచ్చింది. అయితే దీనిని పబ్లిసిటీ స్టంట్‌గా గా మరికొందరు పలు రకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. 'కేజీఎఫ్' తో నేషనల్ రేంజ్‌కు ఎదిగిన ప్రశాంత్ నీల్, 'సలార్'తో మాస్ మేకింగ్‌లో మరోసారి తన టాలెంట్ ప్రూవ్ చేసుకున్నాడు. ఇలాంటి డైరెక్టర్‌కు పబ్లిసిటీ కోసం ముందస్తు రిలీజ్ డేట్ ఎనౌన్స్ చేయాల్సిన అవసరం ఉందా? అతను ఒక్క పోస్టర్ వదిలినా కూడా నేషనల్ మీడియా దృష్టి మళ్లేలా చేస్తాడు. ఈ రోజుల్లో ఒక చిన్న సినిమానే అనుకున్న సమయానికి రావడం లేదు. అలాంటిది పెద్ద సినిమాకు ఒక టార్గెట్ అనుకున్నా వివిధ రకాల కారణాలతో ఆలస్యం అవుతుంటాయి. అలాగే, 'డ్రాగన్' సినిమా ఆలస్యం కావడానికి వెనుక ఉన్న అసలు కారణాలు మరొక కోణంలో చూడాలి. ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర జపాన్ ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉండడం, అలాగే వార్ 2 లాంటి భారీ ప్రాజెక్ట్‌ను కూడా కంప్లీట్ చేయాల్సిన బాధ్యత ఉండటంతో డేట్స్ విషయంలో స్వల్ప క్లారిటీ కొరత ఏర్పడింది. ఈ గ్యాప్‌లో ప్రశాంత్ నీల్ టీం రామోజీ ఫిల్మ్ సిటీలో కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్‌ను ప్లాన్ చేయడం, స్టోరీబోర్డింగ్ పూర్తి చేయడం లాంటి పనులు చేస్తున్నారన్నది వాస్తవం.

బన్నీ.. ఒకేసారి రెండు టార్గెట్లు!

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌ను 'పుష్ప 2' మరో ఎత్తుకు తీసుకెళ్లింది. సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్ ముద్ర వేసింది. అయితే ఈ రెండు భాగాల 'పుష్ప' కోసం బన్నీ దాదాపు ఐదేళ్ల సమయం వెచ్చించాల్సి వచ్చింది. ఇది ఆయనకు స్టార్ హీరోగా ఉండే అత్యున్నత సమయంలో చాలా ఎక్కువ టైం. ఇప్పుడు అదే లోటును భర్తీ చేయడానికి బన్నీ పూర్తిగా స్పీడ్ మోడ్‌లోకి మారిపోయారు. పుష్ప 2 విజయంతో పాటు వచ్చిన వన్ మేన్ మాస్ ఇమేజ్‌ను ఉపయోగించుకుంటూ, అల్లు అర్జున్ తన తదుపరి ప్రాజెక్టులకు క్లియర్ షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నాడు. ఇందులో భాగంగా అట్లీ డైరెక్షన్‌లో ఓ భారీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌కు కమిట్ అయ్యాడు. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్, ప్రీ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి. ఇది పూర్తిగా మాస్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ రూపొందించనున్న చిత్రంగా తెలుస్తోంది. ఇప్పటికే నిర్మాత నాగవంశీ త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్నీ చేయబోయే సినిమా గురించి క్లారిటీ ఇచ్చాడు. "అల్లు అర్జున్ గారు రెండు సినిమాలను ఒకేసారి ప్లాన్ చేయాలనుకున్నారు. మేము మా షూటింగ్ షెడ్యూల్‌ను కూడా అలా ప్లాన్ చేస్తున్నాం. త్రివిక్రమ్ గారి సినిమా 2025 ద్వితీయార్థంలో స్టార్ట్ అవుతుంది," అంటూ వెల్లడించారు. అంటే అట్లీ సినిమా షూటింగ్ కొనసాగుతుండగానే త్రివిక్రమ్ చిత్రం సెట్స్‌పైకి రానుంది. ఒకదాని తర్వాత ఒకటి కాకుండా, రెండింటినీ సమాంతరంగా చేయాలన్నది బన్నీ ఫిక్స్ చేసిన డెడ్‌లైన్. ఇది చూస్తే బన్నీ గతంలో చేసిన తప్పును మళ్లీ చేయకుండా, మార్కెట్‌ను పూర్తిగా క్యాష్ చేసుకునే దిశగా దూసుకెళ్తున్నాడనే విషయం స్పష్టమవుతోంది. స్టార్ హీరోగా ఉన్న సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం, ఎక్కువ మార్కెట్ బేస్ సెట్ చేసుకోవడం ఇప్పుడు అవసరమైనది. 'పుష్ప 2' తో వచ్చిన మ్యాసరిజమ్, క్రేజ్‌ను కాపాడుకోవాలంటే కన్సిస్టెంట్‌గా సినిమాలు విడుదల చేయాల్సిన అవసరం బన్నీకి ఉంది. ప్రస్తుతం త్రివిక్రమ్ స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా ఉన్నాడు. అట్లీ సినిమా కూడా బన్నీ సిగ్నల్ ఇవ్వగానే సెట్స్‌పైకి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు 2025లో బ్యాక్ టు బ్యాక్ బన్నీని పాన్ ఇండియా స్టార్‌గా మరింత ఎస్టాబ్లిష్ చేసే అవకాశాలున్నాయి. అన్ని విషయాల్లో క్లారిటీ, కంట్రోల్ ఉన్న బన్నీకి ఇప్పుడు తక్కువ టైమ్‌లో ఎక్కువ వర్క్ చేయాల్సిన అవసరం ఉంది. మరి ఈ ప్రయత్నంలో అతని మార్కెట్ రేంజ్, అలాగే హీరోగా క్రేజ్.. ఇంకా ఏ స్థాయిలో పెరుగుతుందో చూడాలి.

మూవీ రివ్యూ

ఎల్2: ఎంపురాన్

నటీనటులు: మోహన్ లాల్-పృథ్వీరాజ్ సుకుమారన్-మంజు వారియర్-టొవినో థామస్-అభిమన్యు సింగ్-ఇంద్రజిత్ సుకుమారన్ తదితరులు సంగీతం: దీపక్ దేవ్ ఛాయాగ్రహణం: సుజీత్ వాసుదేవ్ నిర్మాతలు: సుభాస్కరన్- గోకులం గోపాలన్- ఆంటోనీ పెరుంబావూర్ రచన: మురళీ గోపీ

కథ :
కేరళ ముఖ్యమంత్రి రాందాస్ (సచిన్ ఖేడ్కర్) మరణానంతరం తలెత్తిన సంక్షోభ పరిస్థితులను చక్కదిద్దిన ఆయన దత్తపుత్రుడు స్టీఫెన్ నెడుంపల్లి (మోహన్ లాల్).. సీఎం స్థానంలో రాందాస్ కొడుకు జతిన్ (టొవినో థామస్)ను కూర్చోబెట్టి రాష్ట్రం విడిచివెళ్లిపోతాడు. ఐతే తండ్రి మార్గంలో ఆదర్శ పాలన సాగిస్తాడనుకున్న జతిన్ వక్ర మార్గం పడతాడు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా భారీగా కమిషన్ తీసుకుని ఒక చెక్ డ్యామ్ నిర్మించడానికి రెడీ అవుతాడు. అంతే కాక తండ్రి నెలకొల్పిన పార్టీ నుంచి వెళ్లిపోయి.. దేశ రాజకీయాలను శాసిస్తున్న బాబా భజరంగి (అభిమన్యు సింగ్)తో చేతులు కలుపుతాడు. ఇది జతిన్ సోదరి ప్రియ (మంజు వారియర్)కు నచ్చదు. చెక్ డ్యాంకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమైన ప్రియకు ఇబ్బందులు మొదలవుతాయి. దీంతో రాష్ట్రంలోకి తిరిగి స్టీఫెన్ రంగప్రవేశం చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇంతకీ స్టీఫెన్ ఐదేళ్ల పాటు ఎక్కడున్నాడు.. ఏం చేస్తున్నాడు.. అబ్రాం ఖురేషిగా అతను నడుపుతున్న అండర్ వరల్డ్ లో తనకు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి.. కేరళకు తిరిగొచ్చాక అతనేం చేశాడు.. ఇక్కడి పరిస్థితులను ఎలా చక్కదిద్దాడు అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ :
'ఎల్2: ఎంపురాన్' ఇంటర్వెల్ ఎపిసోడ్లో ఫారిన్ కంట్రీలో మాఫియా డాన్ అయిన హీరో పెద్ద గ్యాంగునేసుకుని.. ఇంకో డాన్ గ్యాంగుని కలవడానికి ఒక డెన్లోకి వెళ్తాడు. ఈ డాన్స్ ఇద్దరినీ అంతమొందించడానికి ఇంటర్ పోల్ లేడీ ఆఫీసర్ తన టీంతో కలిసి ఆ డెన్ దగ్గరికి వస్తుంది. బ్యాగ్రౌండ్లో ఇంకో పెద్ద టీం ఆమెతో కోఆర్డినేట్ చేస్తుంటుంది. హీరోను పట్టేసుకుందామని ఆమె లోపలికి అడుగు పెట్టబోతుండగా బాంబు పేలుతుంది. బిల్డింగ్ కూలిపోతుంది. అంతే.. హీరో చనిపోయినట్లు మీడియాలో వార్తలు మొదలవుతాయి. కాసేపటికే కన్ఫర్మేషన్ వచ్చేస్తుంది. హీరో మద్దతుదారులు ఏడుస్తారు. ప్రత్యర్థులు సంబరాలు చేసుకుంటారు. కథలో పెద్ద ట్విస్ట్ చోటు చేసుకున్నట్లుగా పాత్రలన్నీ ఆశ్చర్యపోతుంటాయి. ఇంటర్వెల్ కార్డ్ కూడా పడిపోతుంది. కట్ చేస్తే తర్వాతి సీన్లో.. పేలిపోయిన బిల్డింగ్ లో దొరికిన శవాల్లో హీరోది లేదని తెలిసి ఇంటర్ పోల్ ఆఫీసర్ కు దిమ్మదిరిగిపోతుంది. హీరో ఏమో ఇంకో చోట హీరోయిక్ ఎంట్రీ ఇచ్చి కష్టాల్లో ఉన్న తన చెల్లిని కాపాడతాడు. ఎక్కువగా కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేసే మలయాళం వాళ్లకు ఇలాంటి సీన్లు రాయడం-తీయడం భిన్నంగా అనిపించిందేమో కానీ.. దశాబ్దాల నుంచి ఎలివేషన్లు బిల్డప్పులతో కూడిన కమర్షియల్ సినిమాలు వందల్లో వచ్చిన టాలీవుడ్లో ఇలాంటి సీన్లు మన ప్రేక్షకులను ఏమాత్రం ఎగ్జైట్ చేస్తాయి? ఎంగేజ్ చేస్తాయి? 'లూసిఫర్'లో విషయం ఉన్న కథకే ఎలివేషన్లు జోడించి.. కమర్షియల్ టచ్ ఇచ్చి మెప్పించిన పృథ్వీరాజ్ సుకుమారన్.. ఈసారి మాత్రం దారి తప్పాడు. కంటెంట్ తక్కువ బిల్డప్ ఎక్కువ అన్న తరహాలో 'ఎల్2: ఎంపురాన్' తీసి నిరాశపరిచాడు. 'లూసిఫర్'లో మోహన్ లాల్ సినిమా మొదలైన నలభై నిమిషాలకు ఎంట్రీ ఇస్తాడు. కానీ అతను రంగంలోకి దిగేలోపే కథ రక్తి కడుతుంది. రసవత్తర డ్రామా పండడానికి తగ్గ పునాది పడుతుంది. లాల్ ఎంట్రీ ఇవ్వగానే గూస్ బంప్స్ వస్తాయి. పైకి సాధారణంగా కనిపించినా.. అసాధారణమైన తన నేపథ్యం గురించి తెలిసే కొద్దీ ఎలివేషన్ అదిరిపోతుంది. దీనికి తోడు కథలో అనేక మలుపులూ ఉంటాయి. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి కలుగుతుంది. ఒక దశ దాటాక హీరో చుట్టూ పెద్ద ఉచ్చు బిగుసుకుని... దీన్నుంచి అతనెలా బయటికి వస్తాడనే ఉత్కంఠ మొదలవుతుంది. సమస్యతో పాటు పరిష్కారమూ ఆకట్టుకుంటుంది. కానీ 'ఎల్-2' ఇవే మిస్సయ్యాయి. ఇక్కడ హీరో పాత్రలో పరిణామ క్రమం అంటూ ఏమీ ఉండదు. తన పాత్ర పరిచయంలోనే బిల్డప్ మామూలుగా ఉండదు. అతణ్ని ఇంటర్నేషనల్ డాన్ గా చాలా ఎత్తులో చూపించి.. ఆ తర్వాత ఇండియాలో ఒక స్టేట్ లెవెల్ కి దించుతారు. హీరోకు మొదట్లోనే అంత లెవెల్ చూపించినపుడు.. ఆ తర్వాత అతడి స్థాయికి తగ్గ ఛాలెంజ్ విసరకపోతే కథ ఎలా రక్తి కడుతుంది? ఇదే 'ఎల్2'కు అతి పెద్ద సమస్య. హీరో ఏమైనా చేసేయగలడని అర్థమైపోయాక.. తనకు ఎదురయ్యే సమస్యలేవీ పెద్దవిగా అనిపించవు. హీరో విలన్లందరూ జుజుబీల్లా కనిపిస్తుంటే.. ఇక తర్వాత ఏం జరుగుతుందనే ఉత్కంఠ కానీ ఆసక్తి కానీ ఎలా పుడుతాయి?

నటీనటులు :
'ఎల్2: ఎంపురాన్' పేరుకు మోహన్ లాల్ హీరో కానీ.. ఆయనకు ఇందులో స్క్రీన్ టైం చాలా తక్కువ. మూడు గంటల సినిమాలో ఆయన మహా అయితే ఓ ముప్పావు గంట కనిపిస్తాడేమో. కథ క్లూడా ఆయన కంటే వేరే పాత్రల చుట్టూనే ఎక్కువగా తిరుగుతుంది. ఈ కథ మొదలయ్యేది ముగిసేది పృథ్వీరాజ్ పాత్ర నేపథ్యంలో కావడం గమనార్హం. అతను కనిపించేది కూడా కొన్ని నిమిషాలే. ఐతే మోహన్ లాల్ కనిపించినపుడల్లా తనకే సొంతమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తాడు. లాల్ అభిమానులను ఆకట్టుకునే కొన్ని ఎలివేషన్.. యాక్షన్ సీక్వెన్సులు పడ్డాయి. కానీ మోహన్ లాల్ పెర్ఫామెన్స్ గురించి గొప్పగా మాట్లాడుకునే సన్నివేశాలైతే ఇందులో లేవు. మంజు వారియర్ ప్రతి సన్నివేశంలోనూ చక్కటి నటనతో ఆకట్టుకుంది. పార్టీ పగ్గాలు చేపట్టే సీన్లో ఆమె అదరగొట్టింది. టొవినో థామస్ చూడ్డానికి బావున్నాడు. పెర్ఫామెన్స్ కూడా ఓకే. విలన్ పాత్రలో అభిమన్యు సింగ్ బాగానే చేశాడు. ఇంద్రజిత్ సుకుమారన్ మిగతా ఆర్టిస్టులు పర్వాలేదనిపించారు.

సాంకేతిక వర్గం :
'ఎల్-2'లో సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలు కనిపిస్తాయి. నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. సినిమా చాలా రిచ్ గా కనిపిస్తుంది. ప్రతి సన్నివేశంలో భారీతనం కనిపిస్తుంది. ఎన్నెన్నో లొకేషన్లలో సినిమా తీశారు. సుజీత్ వాసుదేవ్ కెమెరా పనితనం మేజర్ హైలైట్లలో ఒకటి. విజువల్స్ కంటికి ఇంపుగా అనిపిస్తాయి. పాటలు లేని సినిమాలో దీపక్ దేవ్ బ్యాగ్రౌండ్ స్కోర్ బాగానే సాగింది. ఎలివేషన్.. యాక్షన్ సీక్వెన్సుల్లో స్కోర్ ఆకట్టుకుంటుంది. ఇక రైటర్ మురళీ గోపీ 'లూసిఫర్' తరహాలో పకడ్బందీ స్క్రిప్టును అందించలేకపోయాడు. ఈ కథలో ఎమోషన్ లేదు. డ్రామా పండలేదు. డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ విజువల్ గా సినిమాను బాగానే తీశాడు కానీ.. ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా తెర మీద డ్రామాను పండించలేకపోయాడు. కథ ఔట్ లైన్ బాగున్నప్పటికీ.. రసవత్తర కథనం తోడవకపోవడంతో 'ఎల్2: ఎంపురాన్' అంచనాలకు చాలా దూరంలోనే ఆగిపోయింది.

చివరగా: ఎల్2.. బిల్డప్ ఎక్కువ కంటెంట్ తక్కువ
రేటింగ్- 2.25/5

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com